# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక








సంపుటి : 01 సంచిక : 155 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం - 25 - సెప్టెంబర్- 2024

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## నాకు ఆ సీఎం సీటు వద్దు.. ఖాళీగానే ఉంచండి..!

ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి అతిషీ మర్లెనా ఈరోజు (సోమవారం) బాధ్యతలను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆమె ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు.



ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి అతిషీ మర్లెనా ఈరోజు (సోమవారం) బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు.ఆయన కోసం పక్కన మిగతా..2లో

## పని ఒత్తిడిపై నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలుల

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివాదంలో చిక్కుకున్నారు. యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా ఉద్యోగి మరణాన్ని ఉద్దేశిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి.



ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివాదంలో చిక్కుకున్నారు. యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా

### అది ప్రకృతి తెచ్చిన కరువు కాదు..
## కాంగ్రెస్ తెచ్చిన కరువు



- హైడ్రా పేరుతో హైడ్రామాలు: హరీష్‌రావు సీరియస్
- పోలీసుల అత్యుత్సాహం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఏం జరిగిందో చూశాం: హరీశ్ రావు
- తెలంగాణలో అత్యాచారాలు, గూండాయిజం పెరిగాయని ఆరోపణ
- శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వం విఫలమైందన్న హరీశ్ రావు
- సునీతా లక్ష్మారెడ్డి నివాసంపై దాడులు చేశారని ఆగ్రహం
- రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో సమస్యలను డైవర్ట్ చేస్తున్నారన్న మాజీ మంత్రి

రాష్ట్రంలో నీళ్ల లేక పంటలు ఎండుతున్నాయని, అది ప్రకృతి తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువని మాజీ మంత్రి హరీశ్‌రావు ) సంచలన వ్యాఖ్యలు చేశారు.ఇవాళ ఆయన తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. పక్కనే నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిండుకుండలా ఉన్నా రైతులకు పూర్తిగా సాగునీరు అందకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా లో నీళ్ల లేక పంటలు ఎండుతున్నాయని ఆరోపించారు. జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నా ఆ జిల్లాకు ఇలాంటి దుస్థితి రావడం దురదృష్టకరమని తెలిపారు. జిల్లాకు వచ్చే సాగర్ కాలువ కు గండి పడి 22 రోజులు గడిచినా.. ఇప్పటి వరకు ఆ గండిని సరిగా పూడ్చకపోవడం ఏంటని ప్రశ్నించారు. పక్కా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే పంటలు ఎండిపోతున్నాయని ఆయన ఆరోపించారు.

**సాగునీరు ఇచ్చేందుకు చేతకాదా..**

గతేడాది ప్రకృతి తెచ్చిన కరువైతే.. ఈ ఏడాది కాంగ్రెస్ కరువును తీసుకొచ్చిందని ఎద్దేవా చేశారు. రైతులకు కనీసం సాగునీరు ఇచ్చేందుకు ప్రభుత్వానికి చేతకాదా అని ప్రశ్నించారు. ఓ వైపు నీళ్ల లేక పంటలు ఎండుతుంటే.. హైదరాబాద్ నగరంలో నిరుపేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్నారని మండిపడ్డారు. మిగతా..2లో

### టీటీడీ ఆస్తులను దోచేందుకు
# వైసీపీ నేతలు ప్రయత్నించారు

తిరుమల శ్రీవారి ఆస్తుల పరిరక్షణ బాధ్యత కూటమి ప్రభుత్వానిదే అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు.

భక్తులు స్వామిపై విశ్వాసంతో ఆస్తులు ఇచ్చారని అన్నారు.

ఆ ఆస్తులను వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన టీటీడీ పాలక మండలి అమ్మే ప్రయత్నం చేసిందని ఆరోపణలు చేశారు.

జగన్ ప్రభుత్వం టీటీడీ ఆస్తులను... భగవంతుడి ఆభరణాలకు రక్షణ కల్పించిందా లేదా అనే కోణంలో విచారణ జరిపించాలని పవన్ కళ్యాణ్ కోరారు.




అమరావతి: తిరుమల శ్రీవారి ఆస్తుల పరిరక్షణ బాధ్యత కూటమి ప్రభుత్వానిదే అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. భక్తులు స్వామిపై విశ్వాసంతో ఆస్తులు ఇచ్చారని అన్నారు. ఆ ఆస్తులను వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన టీటీడీ పాలక మండలి అమ్మే ప్రయత్నం చేసిందని ఆరోపణలు చేశారు. జగన్ ప్రభుత్వం టీటీడీ ఆస్తులను... భగవంతుడి ఆభరణాలకు రక్షణ కల్పించిందా లేదా అనే కోణంలో విచారణ జరిపించాలని పవన్ కళ్యాణ్ కోరారు.భక్తులు ఇచ్చిన ఆస్తులను విక్రయించాలని గత టీటీడీ పాలక మండలి నిర్ణయించి ప్రకటన కూడా ఇచ్చిందని గుర్తుచేశారు. అసలు నాటి పాలక మండలి స్వామి వారి ఆస్తులను పరిరక్షణ కంటే పప్పుబెల్లాల్లా అమ్మేయడానికే మిగతా..2లో

## తితిదే ప్రక్షాళనకు సమయం ఆసన్నమైంది



తితిదే విషయంలో వైకాపా ప్రభుత్వం అహంకారంతో వ్యవహరించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహించిన మహాయాగంలో ఆయన పాల్గొన్నారు.

తెనాలి: తితిదే విషయంలో వైకాపా ప్రభుత్వం అహంకారంతో వ్యవహరించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహించిన మహాయాగంలో ఆయన పాల్గొన్నారు. మిగతా..2లో

# గూగుల్ టు ఎన్విడియా..

- 15 టాప్ టెక్ సీఈవోలతో ప్రధాని మోదీ రౌండ్ టేబుల్ సమావేశం
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటన కొనసాగుతోంది.




## శాంతి హోమంతో లడ్డూ దోషాలు తొలిగాయి




శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా ముగిసిన శాంతి హోమం

లోక కల్యాణార్థం, సర్వ దోషాల నివారణకు శాంతి హోమం - టీటీడీ ఈవో జె. శ్యామలరావు

భక్తులు సాయంత్రం పూజా సమయంలో క్షమా మంత్రాన్ని పఠించాలి

తిరుమల – శ్రీవారి ఆలయంలో జరిగిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా శాంతి హోమం చేసినట్లు టిటిడి ఈవో శ్యామలరావు తెలిపారు. ఆలయంలో శాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ నేడు నిర్వహించారు.ఈ కార్యక్రమాల అనంతరం ఈవో, ఆలయ అర్చకులు మీడియాతో మాట్లాడారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేసినట్లు ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు తెలిపారు. స్వామి వారికి మహా నైవేద్యం పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రసాదాల తయారీ కేంద్రాల్లో మిగతా..2లో

### తేదీ, సమయం చెబితే సీవీసీ
# దగ్గరకైనా వెళదాం

సిట్టింగ్ జడ్జితో విచారణ

అవినీతి జరగలేదని వారు తేలిస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా

సింగరేణి కార్మికులకు ఇచ్చింది బోగస్ అని ధ్వజంల

బీఆర్ఎస్ నేతల అరెస్ట్‌ను ఖండించిన కేటీఆర్

రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య పరిస్థితి అధ్యయనం చేయడానికి నిపుణులైన డాక్టర్లతో త్రిసభ్య కమిటీ వేశామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు.



రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య పరిస్థితి అధ్యయనం చేయడానికి నిపుణులైన డాక్టర్లతో త్రిసభ్య కమిటీ వేశామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. మాజీ ఆరోగ్య మంత్రి డాక్టర్ రాజయ్య, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో నిజనిర్ధారణ బృందాన్ని బీఆర్ఎస్ ఏర్పాటు చేసిందన్నారు. అయితే గాంధీ హాస్పటల్‌కు వెళ్తున్న ఆ త్రిసభ్య కమిటీని ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. నిజాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతోందని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి, మిగతా..2లో

### తిరుమల ఆలయం ముందు
## ప్రమాణం చేయనున్న భూమన



- కలకలం రేపుతున్న తిరుమల లడ్డూ వ్యవహారం
- తన హయాంలో తప్పిదాలు జరగలేదని నిరూపించుకునేందుకు సిద్ధమైన భూమన
- పుష్కరిణిలో స్నానం చేసి, ఆలయం ముందు ప్రమాణం చేయనున్న భూమన
- తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యిని వాడారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంతో తిరుమలను నాశనం చేశారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యిని వాడారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంతో తిరుమలను నాశనం చేశారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో తిరుమల శ్రీవారి ఆలయం ముందు ప్రమాణం చేసేందుకు టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సిద్ధమయ్యారు. కాసేపట్లో ఆయన ప్రమాణం చేయబోతున్నారు. తన పదవీ కాలంలో ఎలాంటి పొరపాట్లు జరగలేదని నిరూపించుకునేందుకు సిద్ధమయ్యారు. కాసేపట్లో ఆయన తొలుత తిరుమల పుష్కరిణిలో స్నానం చేస్తారు. అనంతర అఖిలాండం వద్ద కర్పూర నీరాజనం అందిస్తారు.

## జగన్‌పై మంత్రి ఆనం ఘాటు వ్యాఖ్యలు

టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడిచిన 100 రోజుల్లో అనేక మంచి కార్యక్రమాలు చేపట్టామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.



నెల్లూరు : టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడిచిన 100 రోజుల్లో అనేక మంచి కార్యక్రమాలు చేపట్టామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని పేరారెడ్డిపల్లి గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రసాదమైన మిగతా..2లో

## 'కుల గణన' పేరు చెప్పడానికే ప్రధాని భయపడుతున్నారు

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాజపాపై మండిపడ్డారు. భాజపా బహుజన వ్యతిరేకి ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా.. రిజర్వేషన్లను కాపాడుకుంటామన్నారు.
- 'కుల గణన' పేరు చెప్పడానికే ప్రధాని భయపడుతున్నారని, బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు.



దిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాజపాపై మండిపడ్డారు. భాజపా బహుజన వ్యతిరేకి ఆయన ఆరోపించారు. మిగతా..2లో

## నాకు ఆ సీఎం సీటు వద్దు.. ఖాళీగానే ఉంచండి..!

మొదటి పేజీ తరువాయి

ఓ కుర్చీని ఉంచడంతో పాటు తాను వేరే సీట్లో కూర్చోని బాధ్యతలు చేపట్టారు. దీనికి సంబంధించిన విజువల్స్ ను ఆమ్ ఆద్మీ పార్టీ ఎక్స్ (ట్విటర్) ఖాతాలో పోస్ట్ చేసింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అతిషీ మర్లెనా మాట్లాడుతూ.. ఢిల్లీ సీఎం కుర్చీ ఎప్పటికీ ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ కోసమే ఉంటుందని తెలిపారు. రాముడు 14 ఏళ్లు వనవాసంలో ఉన్నప్పుడు భరతుడు రాజ్యం యొక్క బాధ్యతలు చేపట్టాల్సి వచ్చినప్పుడు ఎలాంటి బాధ కలిగిందో ఈరోజు నాకు కూడా అంతే బాధగా ఉంది అని పేర్కొన్నారు. ఎంతో కఠిన సమయంలో ఈ బాధ్యతలు స్వీకరిస్తున్నాను అని ఆమె చెప్పుకొచ్చారు. 14 ఏళ్ల పాటు భరతుడు కుర్చీపై చెప్పులు పెట్టుకుని పాలన ఎలా చేశాడో.. నేను కూడా అదే విధంగా రాబోయే నాలుగు నెలల పాటు ఢిల్లీ ప్రభుత్వాన్ని నడిపిస్తాను తెలిపింది. అరవింద్ కేజ్రీవాల్‌పై తప్పుడు కేసులు పెట్టి, అరెస్టు చేసి ఆరు నెలలు జైలులో ఉంచిన.. ఢిల్లీ ప్రజలు ఆయన నిజాయితీపై నమ్మకం ఉంచారని వెల్లడించింది. ఢిల్లీ సీఎం పీఠం అరవింద్ కేజ్రీవాల్‌కే చెందుతుంది.. ప్రజలు మళ్లీ ఆయనను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని అతిషీ మర్లెనా వ్యాఖ్యనించింది

## తితిదే ప్రక్షాళనకు సమయం ఆసన్నమైంది

మొదటి పేజీ తరువాయి

అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. "గత పాలకులకు తితిదే టికెట్లు అమ్ముకునే శ్రద్ధ.. ప్రసాదంపై లేదు. ఐదేళ్లుగా నాణ్యత లేని లడ్డూ ప్రసాదాలు తయారు చేశారు. సంబంధంలేని వ్యక్తులను పాలక మండలిలో నియమించారు. ఆలయ అభివృద్ధికి నిజాయతీగా పని చేసే వారినే నియమిస్తాం. తితిదే ప్రక్షాళనకు సమయం ఆసన్నమైంది" అని అన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజమే కూటమి లక్ష్యం

ఆరోగ్యవంతమైన సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో నిర్వహించిన పోషకాహార మాసోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ప్రతి చిన్నారి, ప్రతి మహిళకీ పోషకాహారం అందించి తీరుతామన్నారు. రక్తహీనత సమస్యను అధిగమించడమే ధ్యేయంగా అడుగులు వేస్తున్నామన్నారు.

100 రోజుల్లోనే కొత్త సబ్‌స్టేషన్లకు అనుమతులు

' ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకాశం జిల్లా కనిగిరిలో పర్యటించారు. అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే కొత్త సబ్‌స్టేషన్లకు అనుమతులు ఇచ్చామన్నారు.

# గూగుల్ టు ఎన్విడియా..

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటన కొనసాగుతోంది. మూడు రోజుల పర్యటన నిమిత్తం అమెరికా వెళ్లిన ప్రధాని.. క్వాడ్ దేశాల సదస్సులో పాల్గొన్నారు. ఆ తర్వాత న్యూయార్క్‌లో జరిగిన ప్రవాస భారతీయులతో ప్రత్యేక కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. తాజాగా టెక్ కంపెనీల సీఈవోలతో ప్రధాని రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్.. న్యూయార్క్‌లోని ఓ హోటల్‌లో ఈ సమావేశాన్ని నిర్వహించింది. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, అడోబ్ సీఈవో శంతను నారాయణ్, ఎన్విడియా సీఈవో జెన్‌సెన్ హాంగ్ సహా 15 టాప్ టెక్ సీఈవోలు ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి సంబంధించిన ఫొటోను మోదీ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. సీఈవోలతో ఫలప్రదమైన చర్చలు జరిగాయని, టెక్నాలజీ, ఇన్నోవేషన్ తదితర అంశాల గురించి చర్చించినట్లు తెలిపారు. సాంకేతికత, ఆవిష్కరణలు సహా పలు అంశాలపై చర్చలు జరిపామన్నారు. ఆయా రంగాల్లో భారత్ సాధించిన ప్రగతి గురించి మాట్లాడినట్లు చెప్పారు. మేడ్ బై ఇండియా గురించి ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు వెల్లడించారు.

## శాంతి హోమంతో లడ్డూ దోషాలు తొలిగాయి

ప్రోక్షణ చేస్తున్నామన్నారు. దోషం కలిగిందన్న భావన లేకుండా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. చివరిగా పూర్ణాహుతి కార్యక్రమంతో అన్ని దోషాలు తొలగుతాయని తెలిపారు. భక్తులెవరూ ఆందోళన చెందవద్దన్నారు. . పవిత్రోత్సవాల ముందు జరిగిన దోషం.. పవిత్రోత్సవాలతో పోయిందని అన్నారు. మార్చిన నెయ్యితోనే ప్రసాదాలు తయారు చేశామని చెప్పారు.శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిశాయనే వార్తలు ఇటీవల పెద్ద దుమారం రేపాయి. ఈ క్రమంలో జరిగిన మహా పాపానికి పరిహారంగా తిరుమల శ్రీవారి ఆలయంలో శాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ నిర్వహించారు.లడ్డూ ప్రసాదాలు, ఇతర నైవేద్యాల పవిత్రత, దైవత్వాన్ని పునరుద్ధరింపజేసేందుకు సోమవారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయంలోని బంగారు బావి చెంతగల యాగశాలలో వైఖానస ఆగమోక్తంగా శుద్ధి, శాంతి హోమాలను టీటీడీ నిర్వహించింది.శాంతి హోమం ముగిసిన అనంతరం ఆలయం వెలుపల టీటీడీ ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మీడియాతో మాట్లాడుతూ, శ్రీవారి ఆలయంలో ఉదయం 6 నుండి 10 గంటల వరకు రుత్వికులు వాస్తు శుద్ధి, కుంభజాల సంప్రోక్షణ నిర్వహించారన్నారు.ఈ శాంతి హోమం ద్వారా భక్తులు లడ్డూ ప్రసాదం మరియు నైవేద్యం నాణ్యతపై తమకున్న భయాలను మరియు అపోహలను పక్కన పెట్టవచ్చు అన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు మాట్లాడుతూ, యాగశాలలో సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, వాస్తు హోమం, కుంభప్రతిష్ట, పంచగవ్య ఆరాధన తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

## తిరుమల ఆలయం ముందు ప్రమాణం చేయనున్న భూమన

ఆ తర్వాత శ్రీవారి ఆలయం ఎదుట ప్రమాణం చేయనున్నారు.తిరుమల లడ్డూ వివాదం దేశ వ్యాప్తంగా దుమారం రేపుతోంది. ఈ అంశంపై సినీ, రాజకీయ ప్రముఖులు అందరూ స్పందిస్తున్నారు. నిందితులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.తాజాగా ఈ వ్యవహారంలో టీటీడీమాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. శ్రీవారి ఆలయం ఎదుట ప్రమాణం చేసేందుకు రెడీ అయ్యారు. సోమవారం మధ్యాహ్నం 3:30 గంటలకు ఆలయానికి చేరుకున్న భూమన.. కాసేపట్లో ప్రమాణం చేయనున్నారు.ఈ సందర్భంగా అక్కడ భూమన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే గత ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వంలో ఎలాంటి అవినీతి జరుగలేదని.. స్వచ్ఛమైన నెయ్యితో లడ్డూలు తయారు చేయించామని అన్నారు.

## 'కుల గణన' పేరు చెప్పడానికే ప్రధాని భయపడుతున్నారు

కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా..రిజర్వేషన్లను కాపాడుకుంటామన్నారు. 'కుల గణన' పేరు చెప్పడానికే ప్రధాని భయపడుతున్నారని, బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు."బహుజన వ్యతిరేక భాజపా ఎన్ని అబద్ధాలు వ్యాప్తి చేసినా – రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతీ వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము" అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు.గాంధీ ఇప్పటికే పలుమార్లు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం అంతంతమాత్రంగానే ఉందన్నారు.

# లేఖ రాయకపోతే అవినీతిని ఒప్పుకున్నట్లే

బీఆర్ఎస, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతూ ఈ పథకం ప్రయోజనాలు ప్రజలకు అందకుండా చేస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ పథకంలో అవినీతి జరిగిందని ఈ రెండూ పార్టీలు(కాంగ్రెస్, బీఆర్ఎస్) ఒకదానిపై మరొకటి ఆరోపణలు గుప్పించుకుంటూ డ్రామాలాడుతున్నాయని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకంలో పెద్దఎత్తున అవినీతికి పాల్పడి తమకు కావాల్సిన వాళ్లకే కాంట్రాక్టులు కట్టబెట్టిందని బీఆర్ఎస్ ఆరోపిస్తుంటే... గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ ఆరోపణలు చేయడం దొందుదొందే అన్న చందంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఈ రెండు పార్టీలు పొలిటికల్ డ్రామా ఆడుతున్నారని ఎద్దేవా చేశారు.దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్న చందంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున కమీషన్లు కొట్టేశారన్నది వాస్తవం అని చెప్పారు. ఈ పథకంలో జరిగిన అవినీతిని వెలికితీయాలన్నా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆరోపణల్లో నిజానిజాలు బయటకు రావాలన్నా సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆధ్వర్యంలో తెలంగాణలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## జగన్‌పై మంత్రి ఆనం ఘాటు వ్యాఖ్యలు

లడ్డులో కల్తీ నెయ్యి వాడి గత పాలకుల దోపిడి చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో పరీక్షలు నిర్వహిస్తే నివేదికలలో జంతువుల కొవ్వు ఉందని స్పష్టం చేశాయన్నారు.మూడు సంవత్సరాలు అనుభవం ఉండాల్సి ఉంటే సంవత్సరం కూడా అనుభవ లేని కంపెనీలకు కట్టపెట్టారన్నారు. జగన్ ముఖ్య మంత్రి అవడానికి సొంత బాబాయినే హత్య చేశారని... తిరుమలను దోచుకోమని మరో బాబాయిని పంపించారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇంత అపచారం జరిగి ఉంటే ఏమి తెలియని నంగనాచిలా ప్రధానికి లేఖ రాశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఒక చీటర్..బ్లాక్ మెయిలర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. కోట్లాది మంది మనోభావాలను దెబ్బ తీశారని జగన్‌పై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఇంతకన్నా నిజం ఏం కావాలి

తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో జరిగిన దుర్మార్గం మళ్లీ జరగ కూడదంటే పాలకమండలి సభ్యుల నియామకం నుంచి పర్చేజ్ కమిటీ వరకు ప్రతి అంశంలోనూ ప్రక్షాళన అవసరమని టీటీడీ పాలక మండలి మాజీ సభ్యుడు ఓ.వి. రమణ స్పష్టం చేశారు.

# టీటీడీ ఆస్తులను దోచేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారు




ప్రయత్నించిందని మండిపడ్డారు. టీటీడీని ఆ విధంగా నడిపించింది ఎవరు? అనేది బయటకు తీస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి వారి ఆస్తులను గత పాలక మండళ్లకు నేతృత్వం వహించినవారు కాపాడారా? వాటిని అమ్మేశారా? అనే సందేహాలు భక్తులకు వస్తున్నాయని పవన్ కళ్యాణ్ అన్నారు. తిరుమల శ్రీవారి ఆస్తులను పరిరక్షించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.టీటీడీ ఆస్తుల విషయంలో గతంలో చేసిన నిర్ణయాలపై సమగ్ర విచారణ చేయించాలని సీఎం చంద్రబాబుని పవన్ కళ్యాణ్ కోరారు. గత పాలక మండలి తమిళనాడులో 23 ఆస్తులను వేలం ద్వారా విక్రయించాలని చూసిందని అన్నారు. ఆ ఆస్తుల విలువ రూ.23.92 కోట్లుగా లెక్కగట్టారని చెప్పారు. టీటీడీ ఆస్తుల విక్రయం ద్వారా రూ.100 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రయత్నించిందని చెప్పారు. చాలా ప్రాంతాల్లో ఉన్న టీటీడీ ఆస్తులను దోచేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. ఆ రోజు ప్రతిపక్ష స్థానంలో ఉన్న పార్టీలు, పలు హిందూ ధార్మిక సంస్థలు బాధ్యతగా, బలంగా స్పందించాయని పవన్ కళ్యాణ్ చెప్పారు.తిరుమల శ్రీవారికి రాజులు, భక్తులు కొన్ని శతాబ్దాలుగా నగలు, ఆభరణాలు అందజేశారని తెలిపారు. ఆ ఆభరణాల జాబితాను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును పవన్ కళ్యాణ్ కోరారు. స్థిరాస్తులను అమ్మేయాలని చూసినవారు శ్రీవారి ఆభరణాలు, బంగారం విషయంలో కూడా కచ్చితంగా ఉన్నారా లేదే అనేదానిపై దృష్టిపెట్టాలని అన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ప్రతి భక్తుడి నుంచి స్పెషల్ దర్శనం కోసం రూ.10,500 తీసుకున్నారని.. భక్తులకు మాత్రం బిల్లు రూ.500కే ఇచ్చారని చెప్పారు. ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి వచ్చిన ఆదాయాన్ని నాటి పాలక మండళ్లు ఎటు మళ్లించాయో కూడా విచారణ చేపట్టాలని పవన్ కళ్యాణ్ కోరారు.శ్రీవాణి ట్రస్ట్ ద్వారా అటు కశ్మీర్ నుంచి ఇటు బెంగాల్ వరకూ ఆలయాలు నిర్మిస్తామని అప్పటి పాలకులు చెప్పారని అన్నారు. అసలు ఆ ఆలయాలు ఎవరి ద్వారా నిర్మాణం చేపట్టారు? ఆ సంస్థ ఏమిటి? అనే అంశాలపై సీఎం చంద్రబాబు విచారణ చేపట్టాలని కోరారు. ఎంత మేరకు శ్రీవాణి ట్రస్ట్ ఆదాయం మళ్లించారో భక్తులకు తెలియజేయాలని అన్నారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న అన్ని ఆలయాలు, సత్రాల ఆస్తుల విషయంలోనూ ఒక సమీక్ష చేయాలని కోరారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టిన గత పాలకులు దేవుడి మాన్యాలు, ఆస్తుల జోలికి వెళ్లకుండా ఉంటారా అనే సందేహం ప్రజల్లో ఉందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# తేదీ, సమయం చెబితే సీవీసీ దగ్గరకైనా వెళదాం

కాంగ్రెస్ ఎంత ప్రయత్నించినా నిజాలను దాచలేరని పేర్కొన్నారు. నిజాలను బయట పెట్టేంతవరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని కేటీఆర్ స్పష్టం చేశారు. కాగా, గాంధీ ఆస్పత్రిలో ఒకే నెలలో 48 మంది శిశువులు, 14 మంది బాలింతలు చనిపోయారని బీఆర్ఎస్ పార్టీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ నేతలను హౌజ్ అరెస్ట్ చేసినట్లు బీఆర్ఎస్ ప్రకటించింది. దీంతో కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. అమృత్ టెండర్లలో అక్రమాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు విజ్ఞప్తి చేసేందుకు హైకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా కేంద్ర విజిలెన్స్ కమిషనర్ దగ్గరికైనా వెళ్దామని అన్నారు. అమృత్ టెండర్లలో తప్పు జరిగిందని తేలిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరిన నేపథ్యంలో ఆదివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పొంగులేటి సవాల్‌ను స్వీకరిస్తున్నానని స్పష్టం చేశారు. 'ఒక మంత్రి తప్పు జరిగిందని నిరూపిస్తే రాజీనామా చేస్తానని బిల్డప్ ఇచ్చారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇద్దరం కలిసి హైకోర్టు సీజే దగ్గరకి పోదాం. వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించమని కోరదాం. సిట్టింగ్ జడ్జి గనుక ఇందులో తప్పు జరగలేదని అంటే.. నేను రాజకీయ సన్యాసం చేస్తా. హైకోర్టు సీజే దగ్గరికి రావడానికి మంత్రిగారికి ఇబ్బంది ఉందంటే డేట్, టైం ఫిక్స్ చేస్తే ఇద్దరం కలిసి కేంద్రంలో ఉండే సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ (సీవీసీ) దగ్గరికి పోదాం. ఒకవేళ మీరు రాకపోయినా ముచ్చే వారంలో సీవీసీకి ఆధారాలు సమర్పిస్తా. సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రికి ఒకటే చెప్తున్నా.. ఇప్పటికైనా టెండర్లు రద్దు చేయాలి..' అని కేటీఆర్ అన్నారు.

### సోదరుడు, బావమరిది ఆ స్థాయికి ఎలా ఎదిగారో సీఎం చెప్పాలి

'సీఎంను పొంగులేటి ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది. వాస్తవానికి పొంగులేటి రాజీనామా చేయాల్సిన అవసరం లేదు. సీఎం రేవంత్ రాజీనామా చేయాలి. ఈ ప్రభుత్వంలోని మంత్రులకు చట్టాలు మాత్రమే కాదు చుట్టరికాలు కూడా తెలిసినట్టు లేదు. భార్య తమ్ముడు బావమరిది కాకుండా ఇంకేమి అవుతాడో పొంగులేటి చెప్పాలి. సొంత బావమరిది కంపెనీకి లాభం చేకూరిస్తే బంధువని అనడమేంటి?. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్‌తో పాటు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్లను కూడా నేను ప్రస్తావించిన నేపథ్యంలో పొంగులేటి ఆగమేఘాల మీద ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కానీ రూ.1,137 కోట్ల అవినీతి జరిగినా, ఒక్క రూపాయి అవినీతి జరిగినా ఈ చట్టం వర్తిస్తుందనే విషయం ఆయన తెలుసుకోవాలి.

### ఢిల్లీకి కప్పం కట్టేందుకే అవినీతి

కేవలం రూ.2 కోట్ల లాభం ఉన్న బావమరిది కంపెనీకి రూ.1,137 కోట్ల కాంట్రాక్టు ఇచ్చి అవినీతి జరగడం లేదు అంటే ఎవరైనా నమ్ముతారా? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే సీఎం సోదరుడు జగదీశ్‌రెడ్డి రూ.వెయ్యి కోట్లుం, బావమరిది సూదిని సృజన్‌రెడ్డి రూ.వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టే స్థాయికి ఎలా ఎదిగారనే విషయాన్ని రేవంత్‌రెడ్డి చెప్పాలి. పొంగులేటి సంస్థకు దక్కిన కొడంగల్ ఎట్టిపోతల కాంట్రాక్టుల గురించి త్వరలో మాట్లాడతా. ప్రజల తరఫున మంత్రులు, ముఖ్యమంత్రి అవినీతిని నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటాం. ఢిల్లీకి కప్పం కట్టేందుకు ప్రభుత్వం ఈ భారీ అవినీతికి తెగబడుతోంది. కేంద్ర ప్రభుత్వ నిధులకు సంబంధించిన అంశంలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మొదలు ఆ పార్టీకి చెందిన ఏ ఒక్క ఎంపీ కూడా మాట్లాడటం లేదు..'అని కేటీఆర్ విమర్శించారు.

### సింగరేణి కార్మికుల పొట్ట కొడుతున్నారు

సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది.. 'దసరా బోనస్ కాదు బోగస్'అని కేటీఆర్ విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'సింగరేణి లాభాల్లో 33 శాతం కార్మికులకు పంచుతున్నట్లు గొప్పలు చెప్పుకుని కేవలం 16.9% మాత్రమే ఇచ్చారు. కార్మికుల కష్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటోంది., పండుగ వేళ ప్రభుత్వం కార్మికుల పొట్ట కొడుతోంది. ప్రతి కార్మికుడికి రూ.1.8 లక్షల నష్టం జరుగుతుంది. సింగరేణి నికర లాభం రూ.4,701 కోట్లు. ఇందులో కార్మికులకు 33 శాతం వాటా కింద రూ.1,551 కోట్లు పంచాలి. ఒక్కో కార్మికుడికి రూ.3.7 లక్షల చొప్పున అందాలి. కానీ కేవలం రూ.796 కోట్లను మాత్రమే కార్మికులకు పంచుతున్నారు..'అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సింగరేణి లాభాల్లో వాటాపై కార్మికులు స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సింగరేణి అద్భుతమైన ప్రగతి సాధించిందని, ఒక్కో కార్మికుడికి అత్యధికంగా 32 శాతం వాటా ఇచ్చామని చెప్పారు. గాంధీ ఆస్పత్రి వద్ద బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడాన్ని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ.. "ప్రభుత్వాస్పత్రుల్లో ఉన్న పరిస్థితులను తెలుసుకునేందుకు వెళ్లిన త్రిసభ్య కమిటీ సభ్యులను అరెస్ట్ చేయటమా.. అసలు ప్రభుత్వానికి ఎందుకంత భయం.. కమిటీ తన పని తాను చేసుకొని పోతే నిజం బయటపడుతుందనా.. అసమర్థ చేతగాని ప్రభుత్వం అసలు రంగు బయట పడుతుందనా" అంటూ ట్వీట్ చేశారు.."నిజంగా ప్రభుత్వం ఏమీ దాచటం లేదంటే బీఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీని దర్యాప్తు చేయనివ్వండి. కమిటీ నివేదిక ద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి తెలుస్తాయి. ప్రజారోగ్యాన్ని మరింత మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రభుత్వానికి సూచనలు అందుతాయి. కానీ ముఖ్యమంత్రి మాత్రం అవేవి జరగవద్దన్న ఇగోతో వ్యవహరిస్తున్నాడు. తెలంగాణ ప్రజల జీవితాలతో సీఎం చెలగాటం ఆడుతున్నాడు.

# అది ప్రకృతి తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు

రైతులు కన్నీళ్లు పెట్టకుండా చూడాలనే సోయి ఉండాలి కాదా అని ప్రశ్నించారు. వరదల్లో నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నష్ట పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. సర్కార్ నిర్వాకం వల్లే సుమారు లక్ష ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని ధ్వజమెత్తారు. వర్షాలతో పంట నష్టపోయిన రైతులతో పాటే.. సాగర్ ఆయకట్టులో నీరందక పంట ఎండిన పొలాలకు కూడా ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు... పోలీసుల అత్యుత్సాహం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏం జరిగిందో మనం చూశాం... పోలీసు అధికారులు చట్టాలకు లోబడి పని చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలో గూండాయిజం, అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 2 వేలకు పైగా అత్యాచారాలు జరిగాయని విమర్శించారు. శాంతిభద్రతల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. హైదరాబాద్, దేవరకద్రలో నిన్న ఒక రోజే రెండు అత్యాచారాలు జరిగాయన్నారు. కానీ పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇలాంటి కేసుల్లో నిందితులకు కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఇంటిపై నిన్న రాత్రి కాంగ్రెస్ గూండాలు దాడులు చేశారని ఆరోపించారు. ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. రాత్రి సమయంలో ఇంటి ముందు పటాకులు పేల్చి, తలుపులు తీయించి మరీ దాడులు చేయడమేమిటన్నారు. ఈ దాడికి సంబంధించి విజువల్స్ కూడా ఉన్నాయన్నారు. ఈ ఘటనపై వెంటనే డీజీపీ చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వం అన్నింటా వైఫల్యం చెందిందని, వీటి నుంచి డైవర్ట్ చేసేందుకు రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో హైడ్రామాకు తెరలేపారని విమర్శించారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో పంటపొలాలు ఎండిపోతున్నాయని, మరోవైపు లక్షలాది మంది డెంగ్యూ, చికెన్ గున్యాతో బాధపడుతున్నారని, వీటిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. కాంగ్రెస్ అంటే రైతుల కన్నీళ్లు తుడిచేది కాదు.. కన్నీరు పెట్టించేది అంటూ తీవ్ర విమర్శలు చేశారు. అలాగే, సీఎం రేవంత్.. హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తున్నారని ఆరోపించారు.మాజీ మంత్రి హరీష్ సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తున్నారు. సీఎం రేవంత్.. హైడ్రా పేరుతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారు. తెలంగాణలో గూండాగిరి పెరిగిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హత్యాచారాలు పెరిగిపోయాయి. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి ఇంటిపై దాడిని ఖండిస్తున్నాం. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి.ఇదే సమయంలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై..'ఇప్పటికైనా ఫిరాయింపులపై కాంగ్రెస్ బదలాయింపులు మానుకోవాలి. అబద్దం చెబితే అతికేటట్టు ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు తెలుసుకోవాలి. ఫిరాయింపులపై మంత్రి శ్రీధర్ బాబు తెలివితేటలు ప్రదర్శిస్తున్నారు. మర్యాదపూర్వకంగా అయితే సీఎంను కాంగ్రెస్ పార్టీ మీటింగ్‌లో కలుస్తారా?. అరికెపూడి గాంధీ సొంత నియోజకవర్గానికి సీఎం వస్తే.. ప్రకాష్ గౌడ్ ఎందుకొచ్చినట్లు?. కాంగ్రెస్ నీతిని ప్రజలు గమనిస్తున్నారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌కు శిక్ష తప్పదు' అంటూ ఘాటు విమర్శలు చేశారు.

ఖమ్మం ప్రజలకు శాపంగా కాంగ్రెస్..

సాగునీరు లేకపోవడంతో ఖమ్మం జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయి. సీఎం రేవంత్ నిర్లక్ష్యం, ముగ్గురు మంత్రుల సమన్వయలోపం కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారు. 22రోజుల నుండి ఆయకట్టు గండి పూడ్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. సాగర్ నిండు కుండలా ఉన్నప్పటికీ ఆయకట్టు పొలాలు ఎండిపోతున్నాయి. గత ఏడాది ప్రకృతి కరువు వస్తే.. ఈసారి కాంగ్రెస్ కరువు తెచ్చింది. మూడు లక్షల ఎకరాల పంటపై మంత్రులకు శ్రద్ధ లేదు.ఖమ్మం ప్రజలు తొమ్మిది మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే అవసరానికి ఒక్కు హెలికాప్టర్ రాదు. సాగు నీరు ఇవ్వరు. ఇదేనా ఖమ్మం ప్రజలకు మీరు ఇచ్చే బహుమతి. మంత్రులు తిరిగేందుకు హెలికాప్టర్లు ఉంటాయి కానీ.. వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు హెలికాప్టర్ ఉండదా?. మిమ్మల్ని గెలిపించడమే ఖమ్మం ప్రజలు చేసిన శాపమా?. వరదల్లో నష్టపోయిన రైతుకు ఎకరాకు 25వేల నష్ట పరిహారం ఇవ్వాలి.

# పని ఒత్తిడిపై నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలు



విద్యార్థులకు చదువుతో పాటు పని ఒత్తిడిని జయించడం గురించి కూడా విద్యా సంస్థలు బోధించాల్సిన అవసరం ఉందంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు విమర్శలకు తావిచ్చాయి. దీంతో కాంగ్రెస్ సహా విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.చెన్నైలోని ఓ కళాశాలలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. విద్యార్థులకు మంచి విద్య అందించడం, వారికి కొలువులు వచ్చేలా సన్నద్ధత చేయడంతోపాటు వారికి పని ఒత్తిడి నిర్వహణ మీదా బోధన జరగాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. సీఏ చదివిన ఓ యువతి పని ఒత్తిడి తాళలేక మరణించారన్న వార్త తనను కలచి వేసిందని పేర్కొన్నారు. అయితే, కంపెనీ పేరు గానీ, ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగి పేరు గురించి ప్రస్తావించకుండా ఆమె మాట్లాడారు. "దైవత్వాన్ని నమ్ముకుంటే పని ఒత్తిడిని జయించొచ్చు. దేవుడి మీద నమ్మకం ఉంచితే.. దేవుడి అనుగ్రహం ఉంటే.. సహజంగానే క్రమశిక్షణ అలవరుతుంది. అప్పుడే ఆత్మశక్తి పెరుగుతుంది. తద్వారా మనోబలం సమకూరుతుంది" అని నిర్మలా సీతారామన్ అన్నారు. విద్యా సంస్థలు దైవత్వాన్ని, ఆధ్యాత్మికతను బోధిస్తే పిల్లలు మనోబలంతో వృద్ధిలోకి రాగలరని తాను విశ్వసిస్తానని పేర్కొన్నారు.క్షీణిస్తున్న పని పరిస్థితుల గురించి మాట్లాడకుండా.. పని ఒత్తిడి జయించడం గురించి మాట్లాడడం పట్ల పలువురు సోషల్ మీడియా యూజర్లు సైతం నిర్మలా సీతారామన్‌ను నిందిస్తున్నారు. కార్పొరేట్లకు ఇబ్బంది వచ్చినప్పుడు మాత్రమే ఆర్థిక మంత్రి పట్టించుకుంటారని, కార్పొరేట్ శ్రమ దోపిడీకి గురైన అన్నా సెబాస్టియన్ వంటి బాధలు పట్టవంటూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బాధితురాలికి అండగా నిలవాల్సింది పోయి.. ఆమెదే తప్పన్నట్లు మాట్లాడడం సరికాదని వ్యాఖ్యానించారు. "క్లిష్టమైన కోర్సుల్లో ఒకటైన ఛార్టర్డ్ అకౌంటెన్సీ డిగ్రీని పూర్తి చేసిన అమ్మాయికి పని ఒత్తిడి గురించి చెప్పాల్సిన అవసరం లేదు. వీలైతే పని విధానం, సుదీర్ఘ పని గంటలు వంటి అంశాల గురించి చర్చించండి. లేదంటే సున్నిత అంశాల జోలికెళ్లకుండా ఉండండి" అంటూ శివసేన (యూబీటీ) నేత ప్రియాంక చతుర్వేది పేర్కొన్నారు.

# మానవహారం నిర్వహించిన స్వచ్ఛంద సేవా సంస్థ స్వచ్ఛత హి సేవ




హుజురాబాద్ నియోజకవర్గం సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : జమ్మికుంట ప్రతినిధి నెహ్రూ యువ కేంద్రం కరీంనగర్ ఆధ్వర్యంలో యువశక్తి యూత్ అసోసియేషన్ రాజ పల్లి వారు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం 24-09-2024 మంగళ వారం రోజున మండల కేంద్రంలో ని ప్రాథమిక ఉన్నత పాఠశాల చెల్పూర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు ఏనుగంటి అనురాధ ఉపాధ్యాయులు పవన్ , సుదామన్ సి .ర్ .పి , విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛత ప్రతిజ్ఞ, మానవ హారం, ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎనుగంటి అనురాధ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం వారితో కలిసి యువ శక్తి యూత్ అసోసియేషన్ వారు మా పాఠశాలను ఎంచుకొని విద్యార్థులను స్వచ్ఛత లో భాగం చేయటం సంతోషంగా ఉందని అన్నారు. అదే విధంగా ప్రతిజ్ఞ చేసినట్టు మన పరిసరాలు, మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వారానికి 2 గంటలు స్వచ్ఛత కోసం సమయం కేటాయించాలని, మనమే కాకుండా మన చుట్టూ ఉన్న ప్రజలకు స్వచ్ఛత గురించి వివరించి స్వచ్ఛత వైపు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయంతం చేసినందుకు యువ శక్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మునిగాల అశోక్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు విద్యార్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గత ఐదేళ్లలో తిరుమల ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వైకాపా పరిపాలన సాగింది..



నార్పల, సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : ప్రపంచంలోనే హిందువులందరికీ ఆరాధ్య దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి.... తిరుమల ఎంత ప్రసిద్ధి చెందినదొ అక్కడ శ్రీవారి లడ్డు ప్రసాదం కూడా అందే ప్రసిద్ధి.. అలాంటి లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడారంటే గత వైకాపా ప్రభుత్వం ఎంత దారుణంగా వ్యవహరించిందో అర్థమవుతుంది... జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో- ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ... తిరుపతి లడ్డు మహాప్రసాదంలో గత వైకాపా ప్రభుత్వం జంతువుల కొవ్వుతో తయారుచేసిన నెయ్యిని వాడడం వల్ల తిరుమల ప్రతిష్టతను, హిందువుల మనోభావాలను భంగం కలిగించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ కలియుగ దైవము శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రాయశ్చిత్తం కోరుతూ 11 రోజులు చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక తపోవనం లోగల వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శుద్ధిచేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, పారాయణం, 108టెంకాయలు కొట్టి వెంకటేశ్వర స్వామి వారిని ప్రాయశ్చిత్తం కోరారు అనంతరం ఆమె మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో తిరుమల ప్రతిష్టను దెబ్బతీసే విధంగా పరిపాలన



సాగించిందని ఇందుకు నిదర్శనమే ప్రపంచంలోనే హిందువులందరి ఆరాధ్య దైవమైన తిరుమల వెంకటేశ్వర స్వామి మహా ప్రసాదం అయినా లడ్డూల తయారీలో జంతువుల కొవ్వును ఉపయోగించి హిందువుల మనోభావాలను పూర్తిగా దెబ్బ తీసారని ఇప్పటికైనా ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి పశ్చాత్తాపం చూపించకపోగా బుకాయిస్తున్నాడని ఇటువంటి నీచులకు దేవుడు శిక్ష కచ్చితంగా విధిస్తాడని ఇప్పటికే ఈ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పి మూలన కూర్చోబెట్టారని ఈ విషయంపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తిరుమల లడ్డు తయారీలో జరిగిన అవకతవకలపై సిట్ ను వేశారని బాధితులకు కచ్చితంగా శిక్ష పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు జయరామి రెడ్డి,లీగల్ సెల్ అధ్యక్షులు మురళి, జిల్లా, నగర కమిటీ సభ్యులు కాశెట్టి సంజీవరాయుడు, గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ ,పెండ్యాల చక్రపాణి,రోళ్ల భాస్కర్, జక్కిరెడ్డి పద్మావతి , వల్లంశెట్టి వెంకటరమణ, కుంకాల లాల్ స్వామి,విశ్వనాథ్ నాయకులు పేరూరు శ్రీనివాసులు ,సాధినేని సూరి,సాధినేని విశ్వ ,మహబూబ్ ఖాన్,ప్రసాద్,మహేష్,భూపతి ,వీర మహిళలు శైలజ,గురు లక్ష్మి ,శ్రావణి ,శరణ్య ,జయంతి,రమణమ్మ ,తెలుగు మహిళలు లక్ష్మినాయుడమ్మ ,వరలక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

# 27న బి. పప్పూరు సహకార సంఘం మహాజన సమావేశం



నార్పల, సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : మండలం పరిధిలోని బి.పప్పూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సమావేశాన్ని ఈనెల 27వ తేదీన నిర్వహిస్తున్నట్టు సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ సృజన్ తెలిపారు. ఈ మహాజన సమావేశానికి సంఘ సభ్యులైన రైతులందరూ తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సహకార సంఘం రికార్డులన్నీ కంప్యూటర్ చేస్తున్నందున రైతులు తమ ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాసుపుస్తకం, వన్ బి, అడంగల్, ఫోన్ నెంబర్, నామిని వివరాలు, 3 ఫోటోలు సంఘం కార్యాలయంలో అందజేయాలని సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ సృజన్, సంఘం సీఈఓ హరిరామేశ్వర్ తెలిపారు.

# మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంతో వైసీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన భేటీ

## పార్లమెంటరీ పార్టీ ప్రత్యేక పరిశీలకుడిగా నియామకం పట్ల కృష్ణదాస్ అభినందనలు



ఆముదాలవలస,సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : శ్రీకాకుళం పార్లమెంటరీ పరిశీలకులుగా వైయస్సార్సీపి పార్టీ తరుపున మాజీ స్పీకర్ , సీనియర్ నాయకులు తమ్మినేని సీతారాం ను, ఇటీవల పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఉత్తరాంధ్ర జిల్లాలోని అత్యంత సీనియర్ నాయకుడిగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న తమ్మినేని సీతారాం ను, మాజీ డిప్యూటీ సీఎం మరియు వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులుగా మళ్ళీ పగ్గాలు చేపట్టిన ధర్మాన కృష్ణ దాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు సోమవారం ఆముదాలవలసలో తమ్మినేని నివాసంలో మాజీ స్పీకర్ సీతారాం ను,కృష్ణదాస్ స్వయంగా కలిసి,అభినందనలు తెలియజేశారు. రానున్న నాలుగున్నర ఏళ్లలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా సమిష్టిగా ఐక్యతతో పని చేద్దామని కృష్ణదాస్ కోరారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను,ప్రజల్లో ఎండగడుతూ పార్టీ ప్రజాపక్షంగా ఉండేలా పోరాటాలు కొనసాగిద్దామని తమ్మినేని సీతారాం అన్నారు. శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ తరపున తమ్మినేని సేవలు చరిత్ర సృష్టించటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు నరసన్నపేట ఎంపీపీ అరంగి మురళి, నరసన్నపేట మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి పొందర కుల అధ్యక్షులు ఆర్ అప్పన్న తదితరులు పాల్గొన్నారు

# లడ్డు వివాదంలో రాజకీయ కోణం

-మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యం

-నిజ నిజాలు నిగ్గు తేల్చే విధంగా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

-ఏపీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం డిమాండ్



ఆముదాలవలస సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :85 శాతానికి పైగా హిందువులు ఉన్న ఆంధ్రప్రదేశ్లో, హిందువుల యొక్క మనోభావాలను దెబ్బతీసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బాధ్యతారహితంగా మాట్లాడటం తగదని ఏపీ మాజీ స్పీకర్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు తమ్మినేని సీతారాం అన్నారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు వివాదం వెనుక దాగివున్న కుట్రను సిబిఐతో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం ఆముదాలవలసలో తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి మరియు వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి హయంలో తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క ప్రతిష్టను ఉన్నత స్థితికి చేర్చారన్నారు. ప్రసాదం కోసం వాడే పదార్థాల్లో నాణ్యత విషయంలో లోప భూయిష్టంగా ఉన్నట్లు అధికారులు గుర్తిస్తే, సరఫరా చేసే అటువంటి గుత్తేదారు సంస్థలను బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగిందన్నారు. నెయ్యి క్వాలిటీ విషయంలో టిటిడి ప్రయోగశాలలో నిర్వహించిన పరీక్షల్లో నాణ్యత సరిగ్గా లేని నెయ్యి ట్యాంకర్లను 14 సార్లు చంద్రబాబు హయాంలో వెనక్కి పంపిస్తే, 18సార్లు జగన్మోహన్ రెడ్డి పాలనలో వెనక్కి పంపించడం జరిగిందన్నారు. ఈ రెండింటినీ బ్యారేజీ వేస్తే ఎవరి పాలనలో నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా ఉన్నారో ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. జంతువుల కొవ్వు కలిపిన నెయ్యితో తయారు చేసే లడ్డూలు గాని ఇతర ఆహార పదార్థాల నుంచి గాని విపరీతమైన దుర్వాసన వస్తుందనే విషయాన్ని ఆహార పరిశోధకులు స్పష్టం చేశారన్నారు. సాధారణంగా కల్తీ చేయాలనుకునే వ్యాపార సంస్థలు పామాయిల్ మరియు హైడ్రోజనేటెడ్ కూరగాయల కొవ్వు కలుపుతారని దీనివలన తక్కువ వ్యయంతో ఎక్కువ లాభార్జన చేసేందుకు కొంతమంది కల్తీదారులు చేసే కుట్రలో భాగం అన్నారు. కోట్ల మంది స్వామి వారి భక్తులను తీవ్ర ఆందోళనలోకి నెట్టే పని చేయాల్సిన అవసరం కూటమి ప్రభుత్వానికి ఎందుకు వచ్చిందో ప్రజలు గమనించాలన్నారు.దీని వెనుక దాగివున్న కుట్ర, నిజ నిజాలు ఏమిటో వాస్తవాలు ఏమిటో తేలాల్సి ఉందన్నారు. లడ్డు తయారీకి మెటీరియల్ ఎవరు సరఫరా చేసినా, నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఆఫ్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లేబరేటరీస్ సర్టిఫై చేయాల్సి ఉందన్నారు. గడిచిన ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో లడ్డు కోసం వాడిన ప్రతి పదార్థాన్ని ఈ లేబరేటరీ నిర్ధారణ చేసిందన్నారు. తిరుమల విశిష్టతను,మన వెంకటేశ్వర స్వామిని ప్రపంచం నలుదిక్కుల చాటాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వ అధినేతకు ఉంటుందన్నారు. వీటన్నింటినీ పక్కనపెట్టి రాజకీయాలు చేయాలని చూడటం నిస్సిగ్గుగా బాధాకరమన్నారు. కలియుగ దైవాన్ని పూజించే కోట్లాదిమంది భక్తులు చంద్రబాబు తీరు పట్ల ఆక్షేపణ వ్యక్తం చేస్తున్న విషయాన్ని కూటమినేతలు గుర్తు ఎరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కళింగ కార్పొరేషన్ చైర్మన్ ప్రస్తుత కళింగ కుల అధ్యక్షులు దుంపల రామారావు బూర్జ ఎంపీపీ కర్ణన దీప బూర్జ జడ్పిటిసి బెజ్జి పురపు రామారావు మండల పార్టీ అధ్యక్షులు ఖండాపు గోవిందరావు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మడి రాంబాబు బుర్జ మాజీ పిఎస్ఈఎస్ అధ్యక్షులు బగది నారాయణమూర్తి తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వం వచ్చి వంద రోజులు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్



సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : ఆమదాలవలస నియోజకవర్గంలో బూ ర్జ మండలంలో అల్లేన గ్రామంలో కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా గడచిన 100 రోజులలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్న ఆమదాలవలస గౌరవ శాసనసభ్యులు శ్రీ కూన రవికుమార్ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీపివిశ్వ ప్రసాద్ మరియు ఆనేపురామకృష్ణ మండల అధ్యక్షులు వావిలపల్లి రాంజీమరియు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నియోజకవర్గ అభివృద్ధి కూటమి లక్ష్యం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు






కొయ్యలగూడెం సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా కోయిలగూడెం మండలం నాలుగవ రోజు గ్రామ సభ కార్యక్రమంలో కొయ్యలగూడెం మండలం రాజవరంలో ఏర్పాటు చేసినటువంటి గ్రామసభకు పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు గారికి ఘణస్వాగతం పలుకుతూ ఆహ్వానించిన రాజవరం గ్రామస్థులు.. గ్రామ సభను మొదటిగా వందేమాతరం గీతం తో ప్రారంభించారు.గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల వద్ద నుండి పలు వినతులను, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాజవరం ప్రాథమిక పాఠశాల హెడమాస్టర్ గారు విద్యార్థులు మరియు తోటి ఉపాధ్యాయుల సహకారంతో 25000 వేల రూపాయలు చెక్కును వరద బాధితులు కోసం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కి అందించారు... కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన విజయాలను ప్రజలతో పంచుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పలు హామీలని నెరవేర్చామన్నారు. పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగాలు , ఉద్యోగులకి 1వ తేదీన జీతాలు , పెంచిన ఫించన్ పంపిణీ , అన్నా క్యాంటీన్ లు ప్రారంభం ఇలా అనేక కార్యక్రమాలు చేశామన్నారు. విజయవాడలో ప్రకృతి విపత్తు కారణంగా నష్టపోయిన ప్రజలని ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు తో సహా అధికార యంత్రాంగం మొత్తం కలిసి పనిచేసింది అన్నారు. వరదల అనంతరం ప్రభుత్వం నష్టపోయిన ప్రజలని ఆదుకునేందుకు వారికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేసిందన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వం అని ప్రజలకు తెలిజేశారు . ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం కన్వీనర్ బోరగం శ్రీనివాస్ మండల అధ్యక్షులు తోట రవి మండల కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

# కొత్త ఎలివేట్ అపెక్స్ ఎడిషన్ కార్ ను విడుదల చేసిన గ్రీన్ హెూండా కపిల్ మోటార్స్ ఎండి కపిల్ ప్రసాద్



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : గ్రేటర్ వరంగల్ పరిధి 47వ డివిజన్ వరంగల్ ఆటోనగర్ లో ఉన్న గ్రీన్ హెూండా కపిల్ మోటార్స్ లో కొత్త ఎలివేట్ అపెక్స్ ఎడిషన్ కారును గ్రీన్ హెూండా కపిల్ మోటార్స్ ఎండి కపిల్ ప్రసాద్ మంగళవారం మార్కెట్ లోకి విడిదల చేసారు ఈ సందర్భంగా ఎండి కపిల్ ప్రసాద్ మాట్లాడుతూ.ఈ వెహికల్ 1 లో అపెక్స్ లోగో రియర్ ఎంబ్లామ్ 2 బ్లాక్ సిల్వర్ ఫ్రంట్ రియర్ సైడ్ స్పాయిలర్స్ 3 డ్యూయల్ టోన్ ఐవరీ అండ్ బ్లాక్ ఇంటీరియర్స్ 4 అపెక్స్ ఎడిషన్ సిగ్నేచర్ సీట్ కేవర్స్ 5 ఏడు రంగులతోం కారు ధర ఎక్స్ షో రూమ్ 12.71 లక్షలు అని తేలిపారు ఈ కార్యక్రమంలో వివేక్ సారంగ్ మేనేజర్ పరమేష్ రాకేష్ రంజిత్ పాల్గొన్నారు.

# హసన్పర్తి 66వడివిజన్ సమస్యల పై వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు తక్షణమే స్పందించాలి

## కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్



హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :హసన్పర్తి 66వ డివిజన్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్ నాగరాజుకి వినతి పత్రం అందించి హసన్ పర్తి నగరంలో గల సమస్యల్ని వేగవంతంగా పరిష్కరించాలని కోరారు హసన్ పర్తి పోలీస్ స్టేషన్ నుండి ఎల్లాపూర్ వరకు రోడ్డు వెడల్పు (డివైడర్) సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు.గత సంవత్సరం పట్టణ ప్రగతిలో మంజూరైనటువంటి వైకుంఠధామం ఇప్పటివరకు కాంట్రాక్ట్ పనులు మొదలుపెట్టలేదు.గతంలో టెండర్ అయిన సి.సి రోడ్లు,సైడ్ డ్రైనేజీలు ఇప్పటివరకు పనులు పూర్తికాలేదు వాటి ఏర్పాటు గురించి హసన్పర్తి పోలీస్ స్టేషన్ నుండి ఎల్లాపూర్ వరకు రోడ్డు వెడల్పు లేక సెంట్రల్ లైటింగ్ లేక రోడ్డు ప్రమాదాల లో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు.దయచేసి శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు హసన్పర్తి 66వ డివిజన్ సమస్యలని దృష్టి లో ఉంచుకొని మా డివిజన్ ప్రజల సౌకర్యాలక్కై న్యాయం చేయగలరని కోరుతున్నాము.

# ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మండలంలోని పల్లగిరి గ్రామంలో మంగళవారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై వందరోజులు పూర్తి అయిందన్నారు. ఇంత తక్కువ కాలంలోనే సీఎం చంద్రబాబు అనేక పథకాలను అమలు చేశారన్నారు. ముఖ్యంగా పింఛన్లపెంపు, ఉచిత ఇసుక పాలసీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, మెగా డిఎస్సీ విడుదల, అన్న క్యాంటీన్ల ప్రారంభం తదితర వాటిని చేపట్టి ఇది చేతల ప్రభుత్వంగా నిరూపణ చేశారని తెలిపారు. వచ్చే దీపావళి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కూడా వైఎస్ జగన అపవిత్రం చేశారని మండిపడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేందుకు గత వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. వంద రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



పోలవరం ఏలూరు జిల్లా సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : పోలవరం మండలం 5వ రోజు గ్రామ సభ కార్యక్రమంలో పోలవరం మండలం పేట ఏర్పాటు చేసినటువంటి గ్రామసభకు పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు కి ఘణస్వాగతం పలుకుతూ ఆహ్వానించిన పేట గ్రామస్థులు... గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల వద్ద నుండి పలు వినతులను, ఫిర్యాదులను స్వీకరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన విజయాలను ప్రజలతో పంచుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పలు హామీలని నెరవేర్చామన్నారు. పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగాలు , ఉద్యోగులకి 1వ తేదీన జీతాలు , పెంచిన ఫించన్ పంపిణీ , అన్నా క్యాంటీన్ లు ప్రారంభం ఇలా అనేక కార్యక్రమాలు చేశామన్నారు. విజయవాడలో ప్రకృతి విపత్తు కారణంగా నష్టపోయిన ప్రజలని



ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు తో సహా అధికార యంత్రాంగం మొత్తం కలిసి పనిచేసింది అన్నారు. వరదల అనంతరం ప్రభుత్వం నష్టపోయిన ప్రజలని ఆదుకునేందుకు వారికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేసిందన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వం అని ప్రజలకు తెలిజేశారు . దీపావళి నుండి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రీ బాలరాజు మరియు తెలుగుదేశం కన్వీనర్ బోరగం శ్రీనివాస్ కి ట గ్రామస్తులు పోలవరం మండల కూటమి నాయకులు ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం కన్వీనర్ బోరగం శ్రీనివాస్ మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని , మండల కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

# హసన్ పర్తి లో ఉచిత ఆరోగ్య శిబిరం

## ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :హసన్ పర్తి మండల కేంద్రంలోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ప్రతిమ రిలీఫ్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హసన్ పర్తి మండల,పరిధిలోని గ్రామాల ప్రజలు ఈ హెల్త్ క్యాంపును సద్వినియోగపరచుకోవాలని ఎమ్మెల్యే తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, డాక్టర్లు హాస్పటల్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళనాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తాల అపర్ణ తల్లిదండ్రుల మనోవేదన తీర్చలేనిది

-వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

-ప్రభుత్వం తరపున ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా

-ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :చందర్లపాడు మండలం ముప్పాళ్ళ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కస్తాల అపర్ణ అకాల మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని వారి తల్లిదండ్రుల మనోవేదన తీర్చలేనిదని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మంగళవారం నాడు నందిగామ మార్చురి వద్ద అపర్ణ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, అకాల మరణం చెందిన అపర్ణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుమార్తె మరణం పట్ల తీవ్ర మనోవేదన చెందుతున్న వారి తల్లిదండ్రులను స్వయంగా కలిసి మనోధైర్యం చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సదరు విషయాన్ని మంత్రివర్యులు నారా లోకేష్ కు , సోషల్ వెల్ఫేర్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. వారి కుటుంబంలో ఉన్న పిల్లలకు అంబేద్కర్ గురుకులంలో చదివించే బాధ్యత తీసుకుంటామని, గ్రామ వార్డు సచివాలయాలలో కుటుంబ సభ్యులు ఒకరికి ఉపాధి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక నేతలతో కలిసి 5 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అపర్ణ కుటుంబ సభ్యులకు అందజేశారు.

# ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు



నార్పల, సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : మండలం కేంద్రంలో నలపరెడ్డిపల్లి గ్రామంలో సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు సూపర్వైజర్ మధుబాల అంగన్వాడి టీచర్ శ్రీదేవి నేతృత్వంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, గర్భవతులు మాట్లాడుతూ పౌష్టికాహారం వలన కలిగే లాభాల గురించి తెలియజేశారు. అంగన్వాడి కేంద్రం నుంచి గ్రుడ్లు,పాలు, ఖర్జూరము బియ్యము కందిపప్పు తదితర వస్తువులు అందజేస్తున్నారని గర్భవతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామూహిక శ్రీమంతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ శ్రీదేవి మాట్లాడుతూ పౌష్టికాహార అనగా చిరుధాన్యాలు, ఆకుకూరలు, కాయగూరలు, గ్రుడ్లు, పాలు లాంటి వాటిని సమృద్ధిగా తీసుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపింది. గర్భవతులకు సుఖ ప్రసవం జరగాలంటే ప్రభుత్వ ఆసుపత్రులకే వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా పౌష్టికాహార మాసోత్సవాలను జరిపించినందులకు సి పి డి ఓ మరియు సూపర్వైజర్ కి అంగన్వాడి టీచర్ శ్రీదేవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, గృహిణులు, గ్రామ రెవెన్యూ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి....

-మండల విద్యాధికారికి వినతిపత్రాన్ని అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు....

-ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం....



రామగుండం సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అనుమతులు లేని ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని, రామగుండం మండల విద్యాధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కొన్ని ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలకు అనుమతులు లేకున్నా,రంగు రంగుల కరపత్రాలతో, హంగు ఆర్భాటాలతో, ఆకర్షించే విధంగా,లేనివి ఉన్నట్టుగా చూపిస్తూ ,మా పాఠశాలలో చేరితే ఫీజులో రాయితీ కల్పిస్తామని, మాయ మాటలు చెప్పి,చేరిన తర్వాత మొత్తం ఫీజు కట్టాలంటూ విద్యార్థులను ,వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తూ,మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాలలకు ప్రభుత్వం నుండి అనుమతులు ఉన్నాయా లేవా అని తెలుసుకొని చేర్పించాలని ఆయన అన్నారు. ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని అనుమతులు లేకున్నా ఇష్టానుసారంగా నడుపుతున్న, ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గొడిసెల ప్రణీత్, గాజుల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సముద్రంలో కొట్టుకువచ్చిన పడవ..



పశ్చిమాఫ్రికా దేశమైన సెనెగల్ తీరంలో తీవ్ర విషాదం సంఘటన చోటు చేసుకుంది. దేశ రాజధాని డాకర్ తీరానికి 38 నాటికల్ మైళ్ల దూరంలో సముద్రంలో ఒక గుర్తు తెలియన పడవ కనిపించింది. సముద్రంలో అనుమానాస్పదంగా కొట్టుకుపోతున్న ఆ పడవలో ఏముందని దగ్గరికెళ్లి చూసిన అధికారులకు కళ్లు బైర్లు కమ్మే దృశ్యం కనిపించింది. ఆ పడవలో కుప్పలు తెప్పలుగా మనుషుల మృతదేహాలు కనిపించాయి. సముద్రంలో కొట్టుకుపోతున్న ఆ పడవలో ఏకంగా 30 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. శరీరాలన్నీ కుళ్లిపోయిన స్థితిలో ఉండటంతో వారిని గుర్తించడం కష్టంగా మారిందని అధికారులు తెలిపారు. ముందు నౌకాదళానికి ఈ పడవ గురించి కొందరు గుర్తు తెలియని వారు సమాచారం అందించారు. ఈ క్రమంలోనే ఓ పెట్రోలింగ్ బోటును పంపగా..ఈ విషాదం వెలుగులోకి వచ్చింది. ఆ పడవ ఎక్కడి నుంచి వచ్చిందో కనుగొనడంతోపాటు మృతుల సంఖ్యను నిర్ధరించే దిశగా విచారణను ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉంటే.. ఈ నెల ప్రారంభంలోనూ సెనెగల్ తీరంలో ఓ వలసదారుల పడవ నీట మునిగి సుమారు 37మంది మృతి చెందారు. ఘర్షణలు, పేదరికం, ఉద్యోగాల కొరత వంటి కారణాలతో పశ్చిమ ఆఫ్రికా నుంచి అనేక మంది వలసదారులు సెనెగల్ ద్వారా విదేశాలకు అక్రమంగా వలస పోతుంటారు. చాలా మంది సమీపంలోని స్పెయిన్ కు చెందిన కానరీ దీవులకు వెళ్తుంటారు.

# బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసీస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం....!

కే రాజన్న సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి.....




రామగుండం సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :మంగళవారం సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 24 నుండి 30 వరకు జరపాలని పిలుపుమేరకు జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోదక్ సమాజ్ 152వ.దినోత్సవం సభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కే రాజన్న మాట్లాడుతూ. మహాత్మ జ్యోతిరావు పూలే ఆనాడు సమాజంలో ఉన్న దురాచారాలను రూపుమాపటానికి అహర్నిశలు కళషి చేశారని, ఎవరు ఎన్ని రకాలుగా వేధించిన లెక్క చేయక పీడిత ప్రజల కోసం సత్యశోధక్ సమాజ్ ను స్థాపించారని, దీనబంధు అనే పత్రికను కూడా ప్రచురించారన్నారు. పూలే సమ సమాజ స్థాపన కోసం పాటుపడ్డాడని అన్నారు. భారతదేశంలోనే తొలిసారిగా బాలికల విద్య కోసం పాఠశాలను స్థాపించారన్నారు.వారుబాల్య వివాహాలు వ్యతిరేకించారని వితంతు వివాహాలను ప్రోత్సాహించారన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే కృషి ఫలితంగానే నేడు కుల మత వర్గ విభేదాలు లేకుండా విద్య అందరకి అందుబాటులో కి వచ్చిందన్నారు. పూలే భార్య సావిత్రిబాయి పూలే తొలి ఉపాధ్యాయురాలిగా స్త్రీ విద్య కోసం ఎంతో కృషి చేశారన్నారు .దేశంలో పాలక ప్రభుత్వాలు ప్రజల మధ్య కులాల పేరిట మతాల పేరిట సిచ్చు పెడుతున్నారని ,పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వ్యతిరేకంగా బ్రాహ్మణయ హిందుత్వ పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సభకు పార్టీ జిల్లా నాయకులు చిలుక శంకర్ అధ్యక్షత వహించగా, నాస్తిక సంఘం రాష్ట్ర నాయకులు జీడి సారయ్య, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, పార్టీ జిల్లా నాయకులు ఈ నరేష్ , పి ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కే జ్యోతి,డివిజన్ నాయకులు బి బుచ్చన్న , ఎం కొమరయ్య, డి రాజేశం,ఎడ్ల రవికుమార్, ఆర్ రాయమల్లు,ఈ మంగ, ఐ సాంబయ్య, బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్టలేనివి

-కార్మికులకు అన్ని రకాలుగా అండగా ఉంటాం

-మేయర్ సునీల్ రావు




కరీంనగర్,సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :స్వచ్ఛతా హి సేవా వారోత్సవాల్లో భాగంగా సఫాయి మిత్ర సురక్ష శివార్ కింద కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి మేయర్,కలెక్టర్, అదనపు కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ లు ఆరోగ్య కార్డులు, బీమా పత్రాలు, రక్షణ సామగ్రి అందించారు.మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ తరఫున మున్సిపల్ కార్మికులకు బీమా ప్రీమియం చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సుమారు రూ. 4,80,000 కేటాయించామన్నారు. ఔట్ సో ర్సింగ్ కార్మికుల్లో ఎవరైనా చనిపోతే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ...పారిశుద్ధ్య కార్మికులు పనులకు వచ్చేటప్పుడు హెల్త్ కార్డులు వెంట తెచ్చుకోవాలన్నారు. ప్రతి మంగళవారం, గురువారం ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కార్మికులకు సూచించారు. రోడ్లపై చెత్త వేయవద్దని.. తడి , పొడి చెత్తను వేరువేరుగా అందించాలని ఇంటి యజమానులకు చెప్పాలన్నారు.మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ కోవిడ్ కాలంలో పారిశుద్ధ్య కార్మికులు ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. కంటి పరీక్షతోపాటు అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 5000 రూపాయలు ప్రకటించిన కాంగ్రెస్ పెద్దలకు తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం....



రామగుండం సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :మంగళవారం తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విట్టల్ నగర్ కార్మికులు కాంగ్రెస్ పెద్దలకు పాలాభిషేకం చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కాంట్రాక్ట్ కార్మికులకు 5000 రూపాయలు దసరా బోనస్ ప్రకటించడంపై కార్మిక క్షేత్రంలో ఆనందాలు వెల్లువిరిశాయి. గత ప్రభుత్వాలు సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులే లేరు అని చెప్పడం కార్మిక హక్కులను నెరవేర్చకుండా మభ్యపెడుతూ, ఎలక్షన్లలో గెలిచి సింగరేణి కాంట్రాక్టు కార్మికులను అణగదొక్కిన విషయాన్ని ప్రతి ఒక్క కార్మికుడు ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వారి హక్కులను మేము నెరవేరుస్తాం అని చెప్పిన విధంగా, కాంగ్రెస్ పెద్దలు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్, మంథని శాసనసభ్యులు ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, కోల్డ్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలకు కార్మికుల పక్షాన, ప్రత్యేక తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం కృతజ్ఞతలు తెలియజేశారు. కాంట్రాక్టు కార్మికులకు అండగా, తోడుగా ఉంటామని భరోసా ఇచ్చిన విషయం కూడా కార్మికులు గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని సంకల్పంతో ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన విధానం, కాంట్రాక్ట్ కార్మికులకు భరోసాగా కాంగ్రెస్ ఉన్నదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను ఉండి శాసనసభ సభ్యులు రఘురామ కృష్ణంరాజు పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన న్యాయవాదులు ప్రజాసంఘాలు




రేపల్లె,సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : ఆర్థిక మరియు క్రిమినల్ నేర చరిత్ర కలిగినటువంటి పశ్చిమగోదావరి జిల్లా ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు ఈనెల 21న కాళ్ల మండలం ఏలూరుపాడు గ్రామంలో నాగేంద్ర స్వామి పుట్టను దర్శించుకోవడానికి వెళ్లి అక్కడ రోడ్డుపై కట్టి ఉన్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్స్ ను ఉద్దేశపూర్వకంగా అవమానించే రీతిలో స్వయంగా చించి పారవేయడమనే విష సంస్కృతిని బాపట్ల జిల్లా రేపల్లె న్యాయవాదులు ప్రజా సంఘాలనాయకులు దారం సాంబశివరావు గోవా రమేష్ రాంజీ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు మంగళవారం రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్లో రఘురామ కృష్ణంరాజుపై దేశద్రోహ చట్టం మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి స్వాతంత్ర సమరయోధుడు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానపరిచిన ఉండి శాసనసభ్యులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రఘురామ కృష్ణంరాజు చర్యను కూటమి పార్టీలకు చెందినటువంటి నాయకులు కార్యకర్తలు కేరింతల కొడుతూ ఈలలు వేయడం యావత్ జాతికి సిగ్గుచేటు చర్య అన్నారు. అంబేద్కర్ పట్ల గౌరవం ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు వెంటనే రఘురామ కృష్ణంరాజు పై చర్యలు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో పాలక ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ న్యాయవాది దారం సాంబశివరావు జైభీమ్ యాక్సెస్ జస్టిస్ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ న్యాయవాదులు కర్రా ప్రతాప్ గుమ్మడి కుమార్ బాబు యడ్ల గోపిరాజు దళిత ప్రజాసంఘాల నాయకులు చెరుకూరి లక్ష్మణరావు వాగోలు రమేష్ మాల యువసేన కార్యదర్శి పెరికల రమణ తదితరులు పాల్గొన్నారు...

# ఆశాస్త్రీయమైన రేషనలైజేషన్ నిబంధనలు మార్చాలి

ఎస్ టి యు



రామడుగు,సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు సంవత్సరాల తరబడి కోరుతా ఉంటే ప్రభుత్వం అశాస్త్రీయమైన రేషనలైజేషన్ జీవో 25ను అమలు చేయాలని పిల్లల సంఖ్యపరంగా ఉపాధ్యాయులను నియమించాలని ఉత్తర్వులు ఇవ్వడం అసంబద్ధమని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్ కట్టా రవీంద్ర చారి లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర బాధ్యులు పిన్నింటి తిరుపతిరావు, సాన కిషన్, వెలిచాల వెంకటస్వామి లతో కలిసి రామడుగు మండలంలో ఎస్టీయూ సభ్యత్వం క్యాంపెయిన్ నిర్వహించారు.ఈ సందర్భంగా వెలిచాల, దేశ్రాజు పల్లి, వెదిర, రామడుగు, గోపాల్ రావు పేట, గుండి, తిర్మలా పూర్, వెంకట్రావుపల్లి, రుద్రారం తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయులకు సభ్యత్వం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరే ఉపాధ్యాయులు బోధించాలని పేర్కొనడం అశాస్త్రీయమని. ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం తో సంబంధం లేకుండా ప్రతి 20 మంది విద్యార్థులకు కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు, తర్వాత ప్రతి 20కి ఒకరి చొప్పున ఉపాధ్యాయులను కేటాయించాలని , అన్ని ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు పోస్ట్ మంజూరు చేసి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీ అయి రిలీవ్ కానీ టీచర్లను వెంటనే రిలీవ్ చేయాలని వారిని రిలీవ్ చేసిన అనంతరమే సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుల ప్రధాన కార్యదర్శి పిఆర్ శ్రీనివాస్ కట్టా రవీంద్ర చారి రాష్ట్ర ఉపాధ్యక్షులు పిన్నింటి తిరుపతిరావు రాష్ట్ర కార్యదర్శి సాన కిషన్, నమస్తే ఉపాధ్యాయ కన్వీనర్ వెలిచాల వెంకటస్వామి జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి శ్యామ్ కుమార్ జిల్లా నాయకులు కోట సమ్మయ్య , రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని కోర్టు చౌరస్తాలోని చాకలి ఐలమ్మ విగ్రహం బహుజల్ల సమక్షంలో అన్ని పార్టీ నాయకుల కుల సంఘాల మతాలకు అతీతంగా గౌరవించుకొని ఆవిష్కరణ కావాలని...

చాకలి ఐలమ్మ విగ్రహానికి రాజకీయ రంగు పులుముతున్న ఇప్పుడున్న ఓ పార్టీ రజకనాయకులు.....



రామగుండం ,సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాట్లు, ప్రారంభోత్సవానికి రాజకీయరంగు అడ్డు వచ్చింది. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో కోర్టు చౌరస్తాలోని చాకలి ఐలమ్మ వారసులు అధిక సంఖ్యలో నివసిస్తున్నారు. ఒక వర్గం నాయకత్వంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని, నిర్మాణాన్ని ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని గోదావరిఖని కోర్టు చౌరస్తాలో ఏర్పాటు చేశారు. విగ్రహ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసుకోగానే మరో వర్గం వారు ఇప్పుడున్న రజక సంఘం నాయకులు రాజకీయ ఒత్తిడితో రెండు వర్గాలు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని ముందు తరాల వారికి చాకలి ఐలమ్మ పోరాట పటిమను, గొప్పతనాన్ని వివరించుటకు ఏర్పాటు చేశారు. అప్పుడున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కోరుకంటి చంద్రన్న. ప్రభుత్వాలు మారడంతో మరో వర్గం వారు పైసా పెట్టుబడి లేక వారి శ్రమ లేకున్నా ప్రారంభోత్సవం చేసేందుకు ఏర్పాట్లు చెయ్యాలని అంటున్నారు. కానీ ఆ విగ్రహ నిలిపిన పెద్దపెల్లి జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు. కోరుకంటి చంద్రన్న పెద్దపెల్లి జిల్లా వ్యవస్థాపకులు టి ఆర్ ఆర్ ఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు ప్రజలు కుల సంఘాలు, పార్టీలకు అతీతంగా కులాలకు అతీతంగా అందరిని కలుపుకొని చేసుకోకపోవడం బాధ వ్యక్తం చేస్తున్నారు రామగుండం రజక ప్రజలు.

### అలా కాకుండా ఇప్పుడున్న



పార్టీ నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ చేద్దామనడం బాధగా ఉంటదని ,ఆ పెట్టిన విగ్రహ కమిటీ వ్యవస్థాపకులు అందరూ బాధ వ్యక్తం చేస్తున్నారు. కానీ ఆ విగ్రహం పెట్టినవారిని 12 మందిని కల్పకోపోవడం, ప్రజలకే హీనంగా కనబడే లాగా ప్రవర్తిస్తున్న ఇప్పుడున్న ఓ పార్టీ రజకులు ఒకే పార్టీకి చెందేలాగా ఇవాళ ఓపెనింగ్ చేస్తామని కొంతమంది అనడం చాలా బాధాకరంగా ఉందని, డబ్బులు పెట్టి విగ్రహం నిర్మించింది ఒకరు కానీ ఇప్పుడున్న ఓ పార్టీ మరో వర్గం రజకులు విగ్రహం పెట్టినవారికి పేరు రావద్దని, నీచ రాజకీయం చేయడం భవిష్యత్ తరాల్లో కుల ఆత్మగౌరవాలను గంగలో కలిపేలాగా చేసేది ఆ పార్టీ నాయకుల అని భావించాల్సి వస్తుంది.ఆ చాకలి ఐలమ్మకు ఇక్కడున్న సంఘం అని చెప్పుకునే తిరిగేవాళ్లు ఎవరు ఒక్క రూపాయి పెట్టుబడి లేదు. భవిష్యత్ తరాల్లో ఇలాంటి దుర్ఘటనలకు పాల్గొన్న వారిని ఎవరు దగ్గరికి తీయని సమాజం, నాయకులు, అధికారులు అనుకుంటున్నారనీ పాలడుగుల కనకయ్య రజక టి ఆర్ ఆర్ ఎస్ పెద్దపల్లి జిల్లా రాష్ట్ర వ్యవస్థాపక నాయకులు తెలిపారు.

## రైతులకు వ్యవసాయం లాభసాటిగా చేసేందుకు పొలంబడి కార్యక్రమం



రేపల్లె ,సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :రైతులకు వ్యవసాయం లాభ సాటిగా మార్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం పొలంబడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని బాపట్ల వ్యవసాయ శాఖ ప్రాజెక్టు మేనేజర్ వాణిశ్రీ తెలియజేశారు. మంగళవారం మండలంలోని కారుమూరు గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారి ఆర్ విజయబాబు ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు సూచించారు ప్రకృతి వ్యవసాయం ఎలా చేసుకోవాలో రైతులు రైతు భరోసా కేంద్రాల వద్ద వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకోవచ్చు అని ఆమె తెలియజేశారు రైతులకు వ్యవసాయ సాంకేతిక విధానం పరిజ్ఞానం విజ్ఞానం కలుగజేసేందుకు పొలంబడి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి ఆర్ విజయ్ బాబు మాట్లాడుతూ ప్రతినెల మంగళ బుధవారాల్లో పొలంబడి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు లాపాలు ఎలా సాధించాలో నేను తెలియజేశారు పంటలకు చీడపీడలు వ్యాపిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు సంప్రదించి తగిన విధంగా పురుగుమందులను చల్లుకోవాలని సింథటిక్ మందులను వాడకం తగ్గించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో విఆర్ఓ వెంకటేశ్వరరావు సర్పంచ్ గుడి రమాదేవి ఏఈఓ తేజస్విని సామ్రాజ్యంపాల్గొన్నారు

## మున్సిపల్ కార్పొరేషన్ లో సర్వసభ సమావేశం



హసన్ పర్తి మండలం,సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ,మరియు పశ్చిమ ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా సభ మొదటగా 61వ డివిజన్ కార్పొరేటర్ దివంగత ఎలకంటి రాములు మరణానికి సంతాపం తెలియజేసి, మౌనం పాటించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజా పాలనకు నిదర్శనంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం కార్పొరేషన్ పరిధిలో 13 డివిజన్ల లో ఉన్న ప్రజలు సమావేశ సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. నయీమ్ నగర్ నాలా పనులు నిర్ణీత కాలంలో పూర్తి చేయించి నా నియోజకవర్గ పరిధిలోని 56 డివిజన్ కి ముప్పు లేకుండా శాశ్వత పరిష్కారం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి మరియు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ప్రతిపక్ష పార్టీల కార్పొరేటర్లకు సైతం మాట్లాడే అవకాశం కల్పించిన సభ ప్రతి అంశం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తాం. ప్రజా సంక్షేమమే మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. స్థానికంగా శాసన సభ్యులుగా మేము చేసిన పనులను చేయబోయే పనులను చేయాల్సిన పనులను సభలో సవివరంగా వివరించడం జరిగింది. మేయర్,మంత్రి,ఎమ్మెల్యేలమందరం వరంగల్ కార్పొరేషన్ కి రావాల్సిన నిధుల కోసం సభ తీర్మాణం తెలిపింది. ప్రథమ పౌరులకు కనీస స్వేచ్ఛ ఇవ్వని దాఖలు కానీ నేడు అన్ని పార్టీల కార్పొరేటర్లకు మాట్లాడే అవకాశం కల్పించడం జరిగింది. అభివృద్ధి,సంక్షేమ విషయంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఎటువంటి తారతమ్యం లేదు. బిఆర్ఎస్ హయాంలో కార్పొరేషన్ నడిపించిన పోకడలకు స్వస్తి పలికి మంత్రి ,మేయర్ ఎమ్మెల్యేలు అందరం నూతన సంప్రదాయానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఈ సేవ కార్యక్రమం



హసన్ పర్తి మండలం,సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :హసన్ పర్తి మండల కేంద్రము లోని ఎమ్మార్వో కార్యాలయం వెనుకాల ఉన్న ట్రైనింగ్ సెంటర్ నందు స్వచ్ఛ హి సేవ 2024 సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ సఫాయి కర్మ చారుల సన్మానం కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిన్యతో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం స్వచ్ఛ హి సేవ 2024 సందర్భంగా హెల్త్ క్యాంప్ లో ఏర్పాటు చేయగా దాన్ని ప్రారంభించిన అవగాహన కలిపించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి, ఎపిడి, ఎంపీడీవో, ఎమ్మార్వో, అధికారులు మరియు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, హసన్ పర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముంపు ప్రభావిత ప్రాంతాల్లో

-అత్యంత పారదర్శకంగా నష్ట గణనను పూర్తిచేశాం.

-ఈ నెల 25న బాధితుల ఖాతాల్లో నష్ట పరిహారం జమ

-179 సచివాలయాల పరిధిలో ఎన్యూమరేషన్ పూర్తిచేసి, ప్రభుత్వానికి నివేదిక సమర్పించాం.

-జాబితాలో చేర్చాలంటూ 38వ వార్డు నివాసితుల నుంచి విజ్ఞప్తులు.

-38వ వార్డు ఎన్యూమరేషన్ పరిధిలో లేనందునే సర్వే నిర్వహించలేదు.

-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



,ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,,సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :ముంపు ప్రభావిత 179 సచివాలయాల పరిధిలో అత్యంత పారదర్శకంగా నష్ట గణన ప్రక్రియను పూర్తిచేసి, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న బాధితుల ఖాతాల్లో డీబీటీ విధానం ద్వారా నేరుగా పరిహారం మొత్తాన్ని జమచేయనున్నట్లు వెల్లడించారు. ఏ ఒక్క బాధిత కుటుంబం ఎన్యూమరేట్ కాకుండా ఉండకూడదనే ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా పలు అవకాశాలు కల్పించడం జరిగిందని.. అర్హుల జాబితాలను సచివాలయాల్లోనూ ప్రదర్శించినట్లు తెలిపారు. వివిధ కారణాల వల్ల ఎన్యూమరేషన్ సమయంలో ఇళ్లవద్ద లేని వారిని కూడా ప్రత్యేక బృందాలతో ఆది, సోమవారం ప్రత్యేకంగా నమోదు చేసినట్లు వివరించారు. అయితే 38వ వార్డు నివాసితులు కొందరు తమను కూడా ముంపు బాధితుల జాబితాలో చేర్చాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారని.. ఈ వార్డు ఎన్యూమరేషన్ పరిధిలోకి రాదని.. అందువల్లే సర్వే నిర్వహించలేదని వివరించారు. ప్రత్యేక బృందాలను పంపించడం జరిగిందని.. ఈ బృందాల విచారణలో 38వ వార్డు నివాసితులు అర్హులు కాదని గుర్తించినట్లు కలెక్టర్ సృజన స్పష్టం చేశారు.

## రెడ్ క్రాస్ ఆశయ సాధనకు కృషి చేద్దాం



బాపట్ల ,సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : రెడ్ క్రాస్ ఆశయ సాధనకు కృషి చేద్దామని కర్లపాలెం ఎంపీడీవో ఎ. శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం ఎంపీడీవో గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావుని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యూనిట్ వారు మర్యాదపూర్వకంగా కలిసి వారి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజానికి అందరు కృషి చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు, కర్లపాలెం రెడ్ క్రాస్ ప్రతినిధులు ఎం పరమానంద కుమార్, బి రాజేష్, వి వెంకట్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సంక్షేమ పథకం పేదవాడి గడప గడపకు అందించే బాధ్యత నాదే

-ఇచ్చిన 6 గ్యారెంటీల అమలు దిశలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-ఇప్పటికే ఉచిత విద్యుత్ 200 యూనిట్ల విద్యుత్ రుణమాఫీ 500 కేస్ సిలిండర్ అమలు చేసి చూపించాం

-వచ్చే నెలలో రేషన్ కార్డుల పంపిణీ ఆ తర్వాత ఇందిరమ్మ ఇండ్లు

-అమరచింత లో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన మక్తల్ ఎమ్మెల్యే



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే మహిళలకు ఉచిత బస్సు ఉచిత విద్యుత్ రుణమాఫీ 500 కే గ్యాస్ సిలిండర్ రెండు లక్షల లాంటి పథకాలు అమలు చేసి చూపించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం ఆయన వనపర్తి జిల్లా అమరచింత మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. మండలంలోని నాగల కడుమూరు అమరచింత తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆయన మహాలక్ష్మి పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు రూపాయలు 500 కే సిలిండర్ ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా నాగల్ కడుమూరు, అమరచింత లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తను పేదింటి నుండి వచ్చిన వ్యక్తిని కాబట్టి పేదల కష్టాలు తెలిసి నమ్మి ఓట్లు వేసిన వారికి న్యాయం చేస్తున్నానని అన్నారు. ప్రతి మహిళ బస్సులో ఉచితంగా ప్రయాణించేందుకు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం రాష్ట్రమంతా మహిళలు అర్పిస్తున్నా రని అరైతులకు రుణమాఫీ చేసిన ఘనత తమకే దక్కిందన్నారు గృహ అవసరాలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ అంతా ఫ్రీ ఇస్తున్నమన్నారు ఆధార్ రేషన్ కార్డులు తప్పులుంటే సరి చేసుకోవాలని సూచించారు గత ప్రభుత్వం లో 2 లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చి తప్పారని అన్నారు పార్టీలకు అతీతంగా పథకాలు ప్రతి గడపకు చేరుస్తామని ఆయన అన్నారు ప్రతి గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు నియోజకవర్గం లో అలాగే అమరచింత మండలంలో ఇల్లు పడిపోయిన ప్రతి ఒక్కరికి 16,500 వారి అకౌంట్లో జమ చేశామన్నారు సంక్షేమ పథకాలు తీసుకున్న లబ్ధిదారుల పేర్లు గ్రామపంచాయతీలో లిస్టు పెట్టాలని ఎమ్మెల్యే అధికారుల సూచించారు గ్రామానికి 46 కోట్ల 17 లక్షల రుణమాఫీ చేశామన్నారు ఈ గ్రామానికి 120 ఇండ్లు మంజూరయ్యాయని ఇంకా 58 ఇండ్లు మంజూరు చేస్తామన్నారు వచ్చే నెలలో వైయస్ ఆధారంగా కొత్త పింఛను రేషన్ కార్డులు ఇస్తామన్నారు అనంతరం లబ్ధిదారులకు ఆయన 500 కే గ్యాస్ సిలిండర్ ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు.



ఈ కార్యక్రమంలో టిపిసి రాష్ట్ర అధికార ప్రతిదీ కేశం నాగరాజు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్ మండల పట్టణ అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, అరుణ్ కుమార్, పోసిరి గారి విష్ణు, హనుమంతు నాయక్, ప్రకాశం, శ్యాం కుమార్, నాగల్ కడుమూరు గ్రామ అధ్యక్షులు ఎం జగదీశ్వర్ రెడ్డి, మహమ్మద్ కౌసర్, బీరప్ప, వెంకటేశ్వర్ రెడ్డి సత్యారెడ్డి శివుడు, కేబి .వెంకటేష్ నర్సింలు గౌడ్, బుదూరు రాజారెడ్డి, తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహ క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు





హసన్ పర్తి మండలం ,సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :హసన్ పర్తి మండల కేంద్రంలోని ఇందిరా మహిళ శక్తి ద్వారా లబ్ధి పొంది జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ సహాయ సహకారంతో కావేరి గ్రామ సమైక్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్నేహ క్యాంటీన్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రానిన్య తో కలిసి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ప్రజా ప్రభుత్వం లో గౌరవ సీఎం రేవంత్ రెడ్డి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ తెలంగాణ ప్రభుత్వం 2024-25 వార్షిక బడ్జెట్లో మహిళా సాధికారికతకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది.వారి కోసం బడ్జెట్లో వినూత్న పథకాలను ప్రభుత్వం ప్రతిపాదించింది.మహిళలను వ్యాపార, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో 'ఇందిరా మహిళా శక్తి'పథకానికి రూపకల్పన చేసింది.ఈ పథకం ద్వారా 63 లక్షల మంది మహిళలకు లబ్ది చేకూరాలనేది ప్రభుత్వం లక్ష్యం. ఇందుకోసం స్త్రీ నిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం సహా వివిధ మార్గాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వృత్తి, నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో పాటు బ్రాండింగ్, మార్కెటింగ్‌లలో మెలకువలు నేర్పించేందుకు సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం ఉమ్మడి ప్రాసెసింగ్ కేంద్రాలతో పాటు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక చిన్నతరహా పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయనున్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఏటా 5,000 గ్రామీణ సంఘాలకు ప్రాంతీయ స్థాయి సమాఖ్యలకు లబ్ది చేకూరే విధంగా కార్యాచరణ చేపడుతుంది. వచ్చే ఐదేళ్లలో వీటిని 25,000 సంస్థలకు విస్తరింపచేయడానికి కృషి చేస్తుందన్నారు. అనంతరం మహిళమణులు ఈ క్యాంటీన్ బాగా నడుపుకొని మరియు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే వారికి తెలియజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కలెక్టర్ వన మహోత్సవంలో భాగంగా చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి, ఎపిడి, ఎంపీడీవో, ఎమ్మార్వో, అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల ప్రజలు మెచ్చేలా 100 రోజుల పరిపాలన



బాపట్ల ,సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ నిర్మల్ కుమార్ మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొన్ని పాయింట్స్.. ..కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత బాపట్ల లో జరిగిన అభివృద్ధి గురించి ప్రతి ఇంటింటికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తిరిగి అభివృద్ధి గురించి తెలియజేయడం జరిగింది. వృద్ధాప్య పెన్షన్ 7000 వికలాంగుల పెన్షన్ 6000 మొదటి నెల ఇవ్వడం జరిగింది అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకువచ్చి రోజుకి 400 మందికి భోజన వసతి కల్పించడం జరుగుతుంది స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కొరకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మినిస్టర్ ని కలిసి బాపట్ల మున్సిపాలిటీకి 68 లక్షలు నిధులు మంజూరు. విజయవాడ, రేపల్లె వరద ముంపుకు గురైన ప్రాంతాలకు బాపట్ల మున్సిపాలిటీ తరుపున ఆహార పొట్లలు డ్రింకింగ్ వాటర్ అందజేసి స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ లో పాల్గొనడం జరిగింది. మంచినీటి ఎస్ఎస్ ట్యాంక్ 9 అడుగులు పూడిక తీయడం జరిగింది. బాపట్ల కు మరొక మంచినీటి ఎస్ ఎస్ ట్యాంక్ కొరకు కలెక్టర్, ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వానికి ప్రపోజల్ పంపడం జరిగింది ఫాగింగ్ మిషన్స్ 10 కొనడం జరిగింది బాపట్ల మున్సిపల్ పరిధిలో ఉన్న 20 సచివాలయాలకు రెండు సచివాలయాలకు కలిపి ఒక ఫాగింగ్ మిషన్ కేటాయించడం జరిగింది. బాపట్ల మార్కెట్ యార్డు ఎదురు ఉన్న ప్రభుత్వ స్థలంలో పార్కును ఏర్పాటు చేస్తాం బాపట్లలో ఉన్న మిగిలిన పార్కులను అందుబాటులోకి తీసుకు వస్తాం డంపింగ్ యార్డ్ లో ఉన్న 50 వేల మెట్రిక్ టన్నులు ఉన్న చెత్తను క్లియర్ చేయడం జరుగుతుంది ఎస్ టి పి సి మూడు ప్లాంట్ లు బాపట్లకు కేటాయించడం జరిగింది బాపట్ల ఉప్పరపాలెం రైల్వే గేటు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు కొరకు ఇన్స్పెక్షన్ చేసి కలెక్టర్ కు లెటర్ పంపడం జరిగింది బాపట్లలో గుంటూరు ఫ్లైఓవర్ జమ్ములపాలెం ఫ్లైఓవర్ కు ఆర్ట్ పెయింటింగ్స్ కొరకు ప్రక్రియలో ఉంది ఇండివిద్యువల్ హౌస్ హెూల్డ్ టాయిలెట్స్, పబ్లిక్ టాయిలెట్స్,ఆస్పిరేషనల్ టాయిలెట్స్ కొరకు కలెక్టర్ కు నివేదిక ఇవ్వడం జరిగింది మార్కెట్ పక్కన ఉన్న రైతు బజార్ గురించి మీటింగ్ జరిగింది. త్వరలోనే రైతు బజార్ అందుబాటులోకి తీసుకొస్తాం బాపట్ల లో ప్రధాన వీధులలో తిరుగుతున్న ఆవులను శ్రీశైలం గోశాలకు తరలించే కార్యక్రమం చేపట్టబోతున్నాం బాపట్ల విజయలక్ష్మి పురం ఏజీ కాలేజీ రోడ్డు ఏరియా లో ఉన్న కోతులను పట్టేందుకు మాట్లాడడం జరిగింది శుక్రవారం నుండి కోతులను పట్టుకొని కోటప్పకొండ అడవిలో కానీ శ్రీశైలం అడవిలో కానీ తరలించడం జరుగుతుంది కుక్కల సమస్య ఎక్కువగా ఉన్నందువల్లకుక్కలకు యాంటీ బర్త్ కంట్రోల్ వాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుంది. పందుల యజ మానులకు కూడా నోటీసులు ఇవ్వడం జరిగింది. వాటిని బయటకు వదలకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది . జీవాలను రోడ్లపై ఎక్కడపడితే అక్కడ కట్ చేయరాదు బాపట్ల నుండి రోజుకి 36 టన్నులు చెత్త వస్తుంది తడి చెత్త పొడి చెత్త హానికరి చెత్త మూడు విధాలుగా వేరు చేయడం జరుగుతుంది.

## నిజాయితీగా ప్రజలకు సేవలందించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజలకు నిజాయితీగా సేవలందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు ఇటీవల శిక్షణ పూర్తిచేసుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు కేటాయించబడిన 19 మంది నూతన ట్రైన్ ఎస్సైలు బుధవారం వరంగల్ పోలీస్ కమీషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. యూత్ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకొని సబ్ ఇన్స్పెక్టర్లను అభినందించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించే అవకాశం కేవలం పోలీసులకు మాత్రమే ఉంటుందని. అలాంటి పోలీసు ఉద్యోగాల్లో చేరినందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలని. ప్రజలకు సేవలందిస్తూ పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పోలీస్ కమిషనర్ సూచించారు

## యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షునిగా కొండరాజు రవణయ్య



పొదిలి సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నియమించడం పట్ల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం జిల్లా నాయకులు కొండరాజు రవణయ్య హర్షం వ్యక్తం చేశారు. బూచేపల్లి కుంటుంబం అంటే అందరికి అందరికీ సాయం చేసే గుణం అని జిల్లాలో మంచి పేరుంది. అన్నదానము, విరాళాలు, హెల్త్ క్యాంపులు, దివ్యాంగులకు సహాయ సహకాలు అందించడం ముందుంటారు. అదేవిధంగా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులుగా చెవిరెడ్డి భాస్కర్రెడ్డిని నియమించటం చాలా మంచి శుభ పరిణానమని అన్నారు. వీరిద్దరి నాయకత్వంలో ప్రకాశం జిల్లాలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు

## సీసీ కెమెరాలను ప్రారంభించిన మక్తల్ ఎమ్మెల్యే



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) :ఒక సీసీ కెమెరా 100 పోలీసులతో సమానమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం ఆయన అమరచింత మండలంలోని నాగల్ కడుమూరు గ్రామంలో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించేందుకు రాగా గ్రామ ప్రజలు ఐక్యమత్యంతో గ్రామంలో 2 లక్షల 30 వేల రూపాయలతో ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాలను టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ నాగరాజ్ గౌడ్, సిఐ శివకుమార్, ఎస్సై సురేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో నేరాల నియంత్రణ కోసం సిఐ శివకుమార్ ఎస్ఐ సురేష్ ఏఎస్ఐ రాములు అవగాహన కల్పించి గ్రామ ప్రజలు చైతన్యం చేసి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేటట్లు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐ శివకుమార్ ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. 2 లక్షల 30 వేల రూపాయల వ్యయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. గ్రామ ప్రజలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఎన్ జగదీశ్వర్ రెడ్డి, కౌసర్ బీరప్ప వెంకటేశ్వర్ రెడ్డి, సత్యారెడ్డి, శివుడు, కేబీ, వెంకటేష్ నరసింహులు గౌడ్, బుదురు రాజారెడ్డి, తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్స్ ప్లే స్కూల్ పై విచారణ చేసి పర్మిషన్ రద్దు చేయాలి....

### పెద్దపల్లి అదనపు జిల్లా కలెక్టర్ అరుణశ్రీ కి వినతి పత్రం ద్వారా ఫిర్యాదు...



రామగుండం సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కేంద్రంలో నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న స్మార్ట్ కిడ్స్ ప్లే స్కూల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని,మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్,(స్థానిక సంస్థలు) ని కలిసి, వివిధ సంఘాల ద్వారా వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేయడం జరిగినది. ధర్మారం మండల కేంద్రంలో ప్రభుత్వా నిబంధనలకు వ్యతిరేకంగా చిన్న చిన్న గదుల్లో పిల్లలను అధిక సంఖ్యలో కూర్చోపెట్టి చదువు చెప్తున్నారు. స్కూల్ కరస్పాండెంట్ బుధారపు మహేందర్ పై క్రిమినల్ కేసు పెట్టి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యజమాన్యం స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో ఎలాంటి నిబంధనలు పాటించకుండా నడిపిస్తున్నారు. చిన్నపిల్లలు ఆడుకోటానికి. ప్లే గ్రౌండ్ కూడా లేదు అకస్మాత్తుగా ఏమైనా ప్రమాదవస్తు జరిగిన కూడా ఫైర్ సేఫ్టీ కూడా లేదు. రెండంతస్తుల బిల్డింగ్ లో స్కూల్ నడుపుతున్నరు బిల్డింగ్ పర్మిషన్ లేదు. కొద్ది రోజుల క్రితం మండల విద్యాధికారి పినమల్ల ఛాయాదేవి కి ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోవడం లేదు. స్కూల్ యజమానికే సహకరిస్తున్నారు. ఆమెపై కూడా కలెక్టర్ కి కంప్లైంట్ చేయడం జరిగినది. వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేసిన పలు సంఘాలు, గొగర్ల మల్లేశం ప్రగతిశీల యువజన సంఘం. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు , పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంగడి కుమార్,, మొగిలి సతీష్ , హ్యూమన్ రైట్స్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, ఆర్. పి.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ పాల్గొన్నారు.

# వీధి కుక్కలు,కోతులతో జాగ్రత్తగా ఉండాలి

### -వెంటపడితే పారిపోకుండా ఉండి ఎదుర్కోవాలి

### -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి






కరీంనగర్, సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : వీధి కుక్కలు, కోతులతో జాగ్రత్తగా ఉండాలని,అవి వెంటపడితే పారిపోకుండా ఉండి ఎదుర్కోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పశు వైద్యశాలలో వివిధ శాఖల అధికారులు, పాఠశాలల విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. కుక్కలు, కోతుల గుంపు కనిపిస్తే పరిగెత్తకుండా నెమ్మదిగా నడవాలన్నారు. వాటికి కనిపించేలా ఆహార ప్యాకెట్లు తీసుకెళ్ల వద్దన్నారు. వీధి కుక్కలతో సన్నిహితంగా ఉండకుండా దూరంగా ఉండాలని, ఆహారం తింటున్న లేదా నిద్రపోతున్న కుక్కలకు భంగం కలిగించొద్దని, కుక్కలపై రాళ్లు, వస్తువులు వేయొద్దని.. అన్నారు.పిల్లలతో ఉన్న కుక్క దగ్గరికి వెల్లకూడదని.. ఆహార పదార్థాలను రోడ్డుపై వేయొద్దని తెలిపారు.ఒకవేళ కుక్క కరిస్తే సబ్బుతో గాయాన్ని కడిగి వైద్యుడిని సంప్రదించాలని తెలిపారు .చికెన్, మటన్ వ్యర్థాలను రోడ్లపై, కుక్కలకు వేయొద్దని అన్నారు.అవి దాడి చేస్తే ఎలా కాపాడుకోవాలో విద్యార్థులకు వివరించాలని ఉపాధ్యాయులకు సూచించారు,చిన్నారులను ఒంటరిగా వదలకూడదని తల్లిదండ్రులను కోరారు . మరోవైపు కుక్కల నియంత్రణలో భాగంగా స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ ప్రక్రియలు వేగవంతం చేస్తున్నాం.అని అన్నారు.కుక్కల నియంత్రణలో ప్రజలు సహకరించాలని.. చిన్నారులను జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు వీధి కుక్కలతో సమస్యలుంటే వెంటనేసంబందించిన అధికారులకు సమాచారం అందిచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాస్, కరీంనగర్ రూరల్, కొత్తపెల్లి మండలాల హెచ్ఎంలు ఏకో క్లబ్ మెంబెర్స్ , పలు పాఠశాలల విద్యార్థులు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

### పాల్గొన్న వ్యవసాయ శాఖ అధికారులు రైతులు



రాజవొమ్మంగి,సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద వ్యవసాయ శాఖ అధికారులు పి రమేష్ నాయుడు అధ్యక్షతన వ్యవసాయ అనుబంధ అధికారులు ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో మంగళవారం



పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ రసాయన ఎరువులు తక్కువగా వాడీ,అధికంగా జీవన ఎరువులు వాడాలని,ప్రకృతి వ్యవసాయంలో పశువుల ఎరువులు,పచ్చి రొట్ట ఎరువులు వాడకం పెంచాలని, భూసార పరీక్షలు చేయించుకోవాలని (పొలం మట్టి పరీక్షలు),ఈ పంట నమోదుపై చర్చించి పంట భీమా,పంట రుణాలు, సున్నా వడ్డీ,పెట్టుబడి సాయం,(ఇన్పుట్ సబ్సిడీ), ఎస్టీ వర్గాలకు చెందిన రైతులకు 90% సబ్సిడీ మీద డ్రిప్ ఇరిగేషన్ పైపులు ఇవ్వడానికి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రమేష్ నాయుడు తెలియజేశారు ఈకార్యక్రమలో మండల బిజెపి పార్టీ కన్వీనర్ తాము సూరిబాబు,పుశుసంవర్ధక డాక్టర్ తరుణ్,మత్స్యశాఖ అధికారి జె సత్యవతి,ఉద్యానవనం అధికారి పి సీతారామరాజు,వ్యవసాయ అధికారి కె ప్రదీప్ కుమార్ స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పులుమామిడి గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ సుధీర్..!!

### -గ్రామాలలో ఎలాంటి సమస్యలు వున్నా సత్వరమే పరిష్కరించాలి....!!

### -అమ్మ ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : అమ్మ ఆదర్శ పాఠశాలలో అసంపూర్తిగా ఉన్నటువంటి పనులను వెంటనే పూర్తి చేయాలనీ వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్ అధికారులను ఆదేశించారు.మంగళవారం నవాబుపేట మండలంలోని పుల్ మామిడి గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని అండర్ డ్రైనేజి, మిషన్ భగీరథ, నర్సరీలను పరిశీలించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా తరగతి గదులలోని కిటికీలు,ఫ్యాన్లు, లైట్స్,ఫర్నిచర్ లు పాఠశాల ఆవరణలోని మౌలిక వసతులు మరుగు దొడ్లు పరిశీలించారు.ఇంకా అసంపూర్తిగా వన్న మరుగుదొడ్లు పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.విద్యార్థులతో మాట్లాడుతూ అందరు ఏకరూప దుస్తువులు ధరించి పాఠశాలకు రావలి బాగ చదివిన వారికి మంచి భవిషత్ ఉంటుంది. మంచి క్రమశిక్షణ అలవార్చుకోవాలని అన్నారు.అలాగే ఎలాంటి సమస్యలు ఎదురైనా తమదృష్టికి తీసుకరావాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి బోధన అందించాలని మాతృభాష తెలుగు స్పష్టంగా చదువలేక పోతున్నారు.నెల రోజుల్లో మళ్ళీ వస్తాను పునఃరవృతం కాకుండా చూడాలి.అనర్గలంగా చదివేల చూడాలని ఉపాధ్యాయులను అదేశించారు.అందులో భాగంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అక్షయపాత్ర భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు మంచి భోజనం అందేలా చూడాలని అన్నారు.

# సింగరేణి లాభాల్లో వాటా నుండి కాంట్రాక్టు కార్మికుల కు ఐదు వేల బోనస్ ఇప్పించడం చారిత్రాత్మక విజయం.....

### - ఏఐటియుసికి అభినందనలు సంతోషం వ్యక్తం చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు....

### -కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అర్జీ వన్ అద్యక్షులు ఎం.ఎ.గౌస్....



రామగుండం సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : సింగరేణి లో గత ఇరవై నాలుగు సంవత్సరాల నుండి పర్మినెంట్ కార్మికుల కు లాభాల్లో వాటా ఇచ్చిన విధంగానే కాంట్రాక్టు కార్మికుల కు కూడా ఇవ్వాలని, గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న పోరాటం తో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు సింగరేణి యాజమాన్యం తో మాట్లాడి ఒప్పించి, రాష్ట్ర ప్రభుత్వం తో కాంట్రాక్టు కార్మికుల కు బోనస్ గా ఐదు వేల రూపాయలు ఇప్పించేందుకు ప్రకటన చేయించడం జరిగిందని, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ అద్యక్షులు ఎం.ఎ.గౌస్ పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె టూఏ ఇంక్లయిన్ వే బ్రిడ్జి వద్ద ఆయన కాంట్రాక్టు కార్మికుల ను కలిసి అనంతరం మాట్లాడుతూ, సింగరేణి లో దాదాపు 25 వేల మంది కాంట్రాక్టు కార్మికులు గత కొన్ని దశాబ్దాలుగా వివిధ విభాగాల్లో పని చేస్తూ లాభాల్లో వారి శ్రమ ఎనలేనిదిని, పర్మనెంట్ కార్మికులకు ఇచ్చిన విధంగా లాభాల్లో వాటా కాంట్రాక్టు కార్మికుల కు ఇవ్వాలని, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అనేక పోరాటాలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికుల కు లాభాల్లో వాటా ఇవ్వాలని ఎన్నో పోరాటాలు, ఆందోళన చేసినా ఇవ్వలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఇటివల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి అధికారం లోకి తీసుకురావడం జరిగిందని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మద్దతు తో కొత్తగూడెం ఎమ్మెల్యే గా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ను గెలిపించడం జరిగిందని, సింగరేణి లో జరిగిన ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గుర్తింపు సంఘం గా గెలవడం జరిగిందని ఆయన అన్నారు. ఏఐటియుసి కి గౌరవ అధ్యక్షులు గా ఉన్న సిపిఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని కోరడం జరిగిందని ఆయన అన్నారు. కాంట్రాక్టు కార్మికుల కు వేతనాలు పెంచాలని, 22 జీ.ఓ ను అమలు చేయాలని, హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని గుర్తింపు సంఘం ఏఐటీయుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు యాజమాన్యం పై ఒత్తిడి చేయడం తో పాటు వారికి లాభాల్లో వాటా ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగిందని, ఈ నెల 18,19,20 తేదీల్లో యాజమాన్యం తో మాట్లాడి కంపెనీ కి వచ్చిన లాభాల్లో కాంట్రాక్టు కార్మికుల శ్రమ ఉందని, వారికి వాటా చెల్లించాలని డిమాండ్ చేయగా యాజమాన్యం ఐదు వేల రూపాయలు బోనస్ గా ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, ఇది ఏఐటియుసి కృషి, కాంట్రాక్టు కార్మికుల విజయమని, కొత్త హక్కును ఏఐటియుసి కాంట్రాక్టు కార్మికుల కు సాధించి పెట్టిందని ఇది చరిత్ర లో నిలిచిపోతుందని, కాంట్రాక్టు కార్మికులు చాలా సంతోషంగా ఉన్నారని, ఏఐటియుసి కి అభినందనలు తెలుపుతున్నారని ఆయన అన్నారు. కాంట్రాక్టు కార్మికులు ఐక్యంగా ఉండి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అనుబంధం గా ఉన్న కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ తో పోరాటాల్లో కలిసి రావాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు రాజు, రమ, రజిత తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కి కెసిఆర్ చేసింది ఏమిటి....?

### -హామీలు ఇవ్వడం తప్ప అమలు జరిపాడా...?

### -30 వేల కోట్ల వసూలు చేయకుండా సింగరేణి దివాలా తీయించాడు...

### -గాంధీ భవన్ ప్రెస్స్ మీట్ లో - కనీస వేతన సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ ...




రామగుండం సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : మంగళవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావం తర్వాత అనేక సభలు పెట్టి సింగరేణికి మేలు చేస్తానని నమ్మపలికిన కెసిఆర్, ఇచ్చిన అనేక హామీలను నిలుపు కోలేక పోయాడని,సింగరేణి సంస్థకు తెలంగాణ ట్రాన్స్ కో , జె న్ కో లు 30 వేల కోట్ల రూపాయల బకాయి పడితే వాటిని చెల్లించటం కోసం చొరవ చూపాల్సింది పోయి, దానిని అడ్డుకొని సింగరేణి నీ దివాలా తియించాడని, 30 వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నప్పటికీ కార్మికులకు జీతాలు ఇవ్వడానికి ప్రతినెల అప్పటి డైరెక్టర్ ఫైనాన్స్,ఇప్పటి చైర్మన్ బలరాం ప్రతినెల బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వచ్చిందని. ఆ దుస్థితికి కారణం కేసీఆర్ నిర్లక్ష్యం చేతకానితనమేనని, శ్రీరాంపూర్ లో 2018 సంవత్సరంలో ఆత్మీయ సమ్మేళనం అని పెద్ద మీటింగ్ పెట్టి, సింగరేణికి ఒక రోజు సెలవు ప్రకటించి, బస్సుల ద్వారా కార్మికుల ను రప్పించి, గొప్ప గొప్ప హామీలు ప్రకటించాడు .కానీ ఒకటి కూడా అమలు జరపలేదని, కార్మికులకు 10 వేల కొత్త క్వార్టర్లు కడతానని ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన విషయం గుర్తు చేశారు . అంతే కాకుండా రామగుండంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తానని చెప్పి దానీ గురించి అసలు ఆలోచన చేయలేదని, పది కొత్త గనులను ప్రారంభిస్తానని వాటిలో భూగర్భగనులు కూడా ఉంటాయని ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి, కొత్తగనులు ప్రారంభించకపోగా ఉన్న గనులు ఎనిమిదింటినీ మూయించాడని, 65 వేల కార్మికుల సంఖ్యను 45000 కుదించాడు సింగరేణినీ అంతర్జాతీయ కంపెనీ చేయిస్తానని , సింగరేణి ద్వారా ఇండోనేషియాలో ఆస్ట్రేలియాలో బొగ్గు గనులు తవ్విస్తానని ప్రగల్భాలు పలికి ఒక్క ఇతర దేశంలో గనులు ప్రారంభించలేదని, కారుణ్య నియామకంలో కరోనా వల్ల మెడికల్ బోర్డు జరగకపోవడం వల్ల ,అనేకమంది వారసులకు వయసు బారు అయింది కాబట్టి వయోపరిమితి 35 నుంచి 40 ఏళ్ళకి పెంచాలని కార్మికులు మొత్తుకుంటే, అది చేస్తానని హామీ ఇచ్చి ఆ మాట నిలుపు కొలేదని కాంగ్రెస్ వచ్చిన నెలల వ్యవధిలో చేశామని చెప్పారు. కార్మికులు సరిహద్దులో సైనికులు లాంటి వారని, వారికి ఇన్కమ్ టాక్స్ నుంచి మినహాయింపు తెస్తానని చెప్పి, అసెంబ్లీలో హడావిడి చేశాడు కానీ తర్వాత పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ మాయ మాటలను కార్మికులు నమ్మలేదు కాబట్టి కెసిఆర్ మోసాన్ని పసిగట్టి ,మొన్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు వారి కుటుంబ సభ్యులకు ఆయనకు గట్టిగా బుద్ధి చెప్పారని, అయినప్పటికీ ఆయన అనుచరగణం కార్మికులను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారని, అలాంటి పనులు మనుకోమని హితవు పలికారు,అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 30 రోజుల్లోనే వారసత్వ ఉద్యోగాలకు వయోపరిమితి, 35 నుంచి 40 సంవత్సరాల పెంచుతూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, రామగుండంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి నిర్ణయం చేయటం జరిగింది అని, పెండింగ్లో ఉన్న 441 మంది డిపెండెంట్ లకు స్వయంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా, ఉపముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరిగిందని,ఇది కాక టిఆర్ఎస్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో కొన్ని ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు జరగగా, అటువంటి అక్రమాలు జరగకుండా ఉండేందుకు కంప్యూటర్ బేస్ టెస్ట్ ఆధారంగా 1580 మందిని ఉద్యోగాలకు తీసుకోవడం జరిగిందని, సింగరేణి విస్తరణ కోసం ప్రస్తుత థర్మల్ పవర్ ప్లాంట్ లో మరో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయటానికి టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, బి పవర్ హౌస్ ఉన్న ప్రాంతంలో మరో 800 మెగా వాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి అంగీకరించడం జరిగిందని, సింగరేణి సంస్థకు సుస్థిర ఆర్థిక పునాదులు కల్పించడం కోసం సోలార్ పవర్ ను విస్తరించడం జరుగుతుందని, సింగరేణి సంస్థను నెట్ జీరో ఎనర్జీ కంపెనీగా మార్చడం కోసం కంపెనీ వ్యాప్తంగా 450 మెగా వాట్స్ సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని, ఇది 2025 -26 పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందని, సింగరేణి అంతర్జాతీయ స్థాయికి చేర్చడానికి ఈ ప్రభుత్వము కృతనిచ్చేయంతో ముందుకు పోతున్న తరుణంలో, పనిగట్టుకొని కార్మికులను అనవసరంగా రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవద్దని హితవు చెబుతున్నాను అని తెలిపారు.

# బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వం వచ్చి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు .

బాపట్ల సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : గడపగడపకు తిరిగి 100 రోజుల ప్రభుత్వం గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు వంద రోజుల ప్రభుత్వం పై సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ:- 100 రోజుల పాలనలో 100కు పైగా అభివృద్ధి పనులపై దృష్టి పెట్టిన ప్రభుత్వం మన మంచి ప్రభుత్వం. నాయకుల్లాగా కాకుండా సేవకుల్లాగా పని చేస్తాం కాబట్టే ఇది మంచి ప్రభుత్వం. గత ఐదు సంవత్సరాలు పరిస్థితులు చూసిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్ పాలన పట్ల విసుగు చెంది ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడవాలి అంటే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు కి కూటమి పార్టీలకు పూర్తి అధికారం అందించారని తెలిపారు.





### ప్రజల అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారు. వరదల్లో చిక్కుకున్న ప్రజల కోసం దాదాపు 10 రోజుల పాటు దగ్గరుండి వారికి సేవలు అందించిన గొప్ప వ్యక్తి నార చంద్ర బాబు నాయుడు అని అన్నారు వృద్ధులకు అవ్వ తాతలకు పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే... మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే తిరుగులేని చరిత్ర సృష్టించారన్నారు. ఎంతో మంది పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటిన్ ను పునః నిర్మాణం చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు దేనని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చేదిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను" రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించమన్నారు. అంతే కాకుండా ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందన్నారు. ఈ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తాం రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తాం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతుంది వెనక్కి వెళ్లిన కంపెనీలన్నీ తిరిగి వస్తాయన్నారు. ఎన్.డి.ఏ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నాం అని అన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరినీ కలిసి ప్రతి ఒక్కరి ఇబ్బందిని తొలగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త నామ శివ నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు,గ్రామ పార్టీ అధ్యక్షులు జెట్టి దినేష్, మాజి ఎం.పి.పి మానం విజేత,కృషి బాబు,చెన్నుపాటి కిషోర్, ఎం.డి.ఓ. బాబురావు, ఈ.ఓ.పి.ఆర్.డి శరత్, మోహన్ రావు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బూరుగుపూడిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రారంభించినఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, కిర్లంపూడి,సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి వి ఎస్ సి హరి , వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ దైవకుమార్, వ్యవసాయ శాఖ కోఆర్డినేటర్ డాట్ సెంటర్ పెద్దాపురం డాక్టర్ ఎస్ దయాకర్, కీటక శాస్త్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి. క్రాంతి వ్యవసాయ పరిశోధన స్థానం మార్టేరు డాక్టర్ ఎం సుధారాణి, మండల వ్యవసాయ అధికారి జోకా అమృత ఆధ్వర్యంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కిర్లంపూడి మండలం బూరుగుపూడి లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రారంభించి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ వ్యవసాయం లాభ సాటిగా మార్చేందుకు వ్యవసాయాన్ని విస్తరించడానికి కార్యక్రమాలు చేపట్టామని ప్రతి మంగళ బుధవారాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు నాయకులు పొలంబాట పట్టి పొలం సాగుపై ఆధునిక యంత్రాలపై సూచనలు, సలహాలు అందిస్తారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏపీడి మైక్రింగేషన్, డిడి సర్కులర్ మి, విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్లు కే సందీప్ కుమార్, వి వెంకటేష్, ఎం మౌనిక, పి శ్యాం కుమార్, పి హరికృష్ణ అధిక సంఖ్యలో రైతులు ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..



గుంటూరు జిల్లా సెప్టెంబర్ 24 (జనం రిపోర్టర్) : పొన్నూరు పట్టణంలోని అబ్దుల్ కలాం షాదీ ఖానాలో మంగళవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు ఉర్దూగర్ పర్యవేక్షణ సభ్యులు పట్టణానికి చెందిన కార్మికుడు సాంబయ్య కూతురు వివాహానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు. ఆర్థిక సహాయం అందించిన తెదేపా మైనారిటీ నాయకులకు సాంబయ్య కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 11,Ananthapuramu Dist.,(A.P).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com